ప్రభాత
# సూర్య
www.suryaa.news
తెలుగు జాతీయ దిన పత్రిక
వేల రూ.5/ - పేజీలు : 8 ఆదివారం 15 జూన్ 2025 సంపుటి: 01, సంచిక : 39
PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD

## గొల్ల కురుమలకు మంత్రి పదవి ఇవ్వాలి

**హైదరాబాద్ :** గొల్ల కురుమలకు రాష్ట్ర మంత్రివర్గంలో స్థానం కల్పించాలని బీసీ స్టూడెంట్ ఫెడరేషన్ స్టేట్ ప్రెసిడెంట్ సైదులు రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ మేరకు గొల్ల కురుమ సామాజిక వర్గానికి మంత్రి పదవి ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ఉస్మానియా యూనివర్సిటీలోని ఆర్ట్స్ కళాశాల వద్ద కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా సైదులు మాట్లాడుతూ దాదాపు తెలంగాణ రాష్ట్రంలో గొల్ల కురుమలు 28 లక్షల జనాభా ఉన్నారని తెలిపారు. జనాభా దామాషా ప్రకారం మేమెంతో మాకు అంత వాటా దక్కాలన్నారు. మంత్రి పదవితో పాటు రెండు ఎమ్మెల్సీ స్థానాలను కేటాయించాలన్నారు ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థి నాయకులకు నామినేటెడ్ పదవులు సైతం కాంగ్రెస్ ప్రభుత్వం ఇవ్వాలని అన్నారు. పార్టీ అంతర్గత పదవులలో కూడ గొల్ల కురుమలకు స్థానం కల్పించాలన్నారు..

విలేకరులు కావలెను
సీనియర్ జర్నలిస్టుల సారధ్యంలో వస్తోన్న జాతీయ తెలుగు దినపత్రిక 'సూర్య' కి నిబద్ధత కలిగిన యువ, నవతరం కలం యోధులు కావాలి.
96667 32777
ప్రభాత సూర్య
www.suryaa.news

# హాలీవుడ్‌కు వేదికవ్వాలి

- అంతర్జాతీయ సినీ పరిశ్రమకు హైదరాబాద్ వేదికగా మారాలి: సీఎం రేవంత్
- అందుకు సినీ పెద్దలు కృషిచేయాలి...
- ప్రభుత్వం కొంత కఠినంగా కనిపించినా అది సినిమా అభివృద్ధి కోసమే..
- తెలుగు సినీ పరిశ్రమకు ఏం కావాలో నాకు చెప్పండి..
- ప్రభుత్వం మీకు అండగా ఉంటుంది
- నేను మరో 22 ఏళ్ల క్రియాశీల రాజకీయాల్లో ఉంటా..
- ఏ హోదాలో ఉన్నా సినీ పరిశ్రమ అభివృద్ధికి సహకరిస్తా
- తెలంగాణ గద్దర్ ఫిల్మ్ అవార్డుల ప్రదాన కార్యక్రమంలో ప్రసంగించిన సీఎం



సూర్య హైదరాబాద్

అంతర్జాతీయ సినీ పరిశ్రమ హాలీవుడ్‌కు హైదరాబాద్ వేదికగా మారాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆకాంక్షించారు. ఈ దిశగా సినీ పెద్దలు కృషిచేయాలని పిలుపునిచ్చారు. భారతీయ సినిమా అంటే ఒకప్పుడు బాలీవుడ్ అని అందరూ భావించేవారు.. కానీ ఇప్పుడు పరిస్థితి మారిందన్నారు. భారతీయ సినిమాల్లో తెలుగు సినిమా ముందు వరుసలో ఉందని చెప్పారు. ఇకపై బాలీవుడ్‌కు హైదరాబాద్ వేదిక కానుందని పేర్కొన్నారు. శనివారం హైటెక్స్‌లో తెలంగాణ గద్దర్ చలనచిత్ర అవార్డుల ప్రదానోత్సవం వైభవంగా జరిగింది. 2014 నుంచి 2024 వరకు ఉత్తమ చలనచిత్రాలకు అవార్డులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ.. 'కాంగ్రెస్ ప్రభుత్వం సినీ పరిశ్రమను గౌరవించి 1964లో నంది అవార్డులు ఇవ్వాలని నిర్ణయం తీసుకుంది. ఆ అనవాయితీ ఉమ్మడి రాష్ట్రంలో కొనసాగింది. కొన్ని కారణాలవల్ల ఈ అవార్డుల పంపిణీ - మిగతా2లో



## ఆదాయం ఆశల పల్లకీలో..

- పెరుగుతుందన్న ధీమాతో 74 శాతం గ్రామీణులు
- పొదుపు మొత్తాలు తగ్గాయన్న 28.7 శాతం మంది
- నాబార్డు ద్వైమాసిక సర్వేలో ఆసక్తికర అంశాలు
- గత కొన్ని నెలలుగా గ్రామీణ రంగం పుంజుకుంటోందన్న సానుకూల ఆలోచనలకు అనుగుణంగా ఉంది.

# ఆపరేషన్ సిందూర్‌తో వాయుసేన శక్తి చూపాం



- ఎయిర్ చీఫ్ మార్షల్ ఏపీ సింగ్
- దేశానికి ఏ అవసరం వచ్చినా ముందుంటాం
- యువ అధికారులు దేశ సేవకు అంకితం అవ్వాలి
- ఏఎఫ్ఏలో విజయవంతంగా శిక్షణ పూర్తి చేసుకున్న 254 మంది కేడెట్లు

సూర్య హైదరాబాద్

ఆపరేషన్ సిందూర్ భారత వైమానిక దళ సత్తాకు నిదర్శనంగా నిలుస్తుందని చీఫ్ ఆఫ్ ది ఎయిర్ స్టాఫ్ (సీఏఎస్) ఎయిర్ చీఫ్ మార్షల్ ఏపీ సింగ్ అన్నారు. శత్రువును కచ్చితత్వంతో దెబ్బకొట్ట గలమని నిరూపించామని, భారత వాయుసేన సామర్థ్యాన్ని ఈ ఆపరే షన్‌లో ప్రదర్శించామని ఆయన పేర్కొన్నారు. భారత వైమానిక దళానికి చెందిన 254 మంది ఫ్లైయింగ్, గ్రౌండ్ డ్యూటీ విభాగాల ఫ్లైట్ కేడెట్లు విజయ వంతంగా శిక్షణ పూర్తి చేసు కున్న సందర్భంగా దుండిగల్‌లోని ఎయిర్ ఫోర్స్ అకాడమీ (ఏఎఫ్ఏ) లో శనివారం ఘనంగా కంబైన్డ్ గ్రాడ్యుయేషన్ పరేడ్ జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎయిర్ - మిగతా2లో

## భూదాన్ దందా నిజమే!



- అధికారుల అండతో భూముల స్వాహాకు కబ్జాదారుల కుట్ర: ఈడీ
- ప్రైవేట్ వ్యక్తులతో అధికారులు కుమ్మక్కు
- రికార్డుల తారుమారుతో భారీ పన్నాగం
- తహసీల్దార్ నుంచి సీసీఎల్ఏ దాకా పాత్ర
- త్వరలో మరిన్ని కీలక విషయాలు వెల్లడిస్తాం
- హైకోర్టులో కౌంటర్ దాఖలు చేసిన ఈడీ



## 'ఏఐ-171' రద్దు!

- దానిస్థానంలో ఏఐ-159
- విమాన ప్రమాద మృతులకు నివాళిగా నెంబరుకు స్వస్తి
- ఏదైనా దుర్ఘటన సంభవించినప్పుడు సాధారణంగా విమాన నెంబర్లను మారుస్తారని, ఇది అంతటా జరిగే ప్రక్రియే



## 274కు పెరిగిన మృతుల సంఖ్య

- మెడికల్ కాలేజీలో 33 మంది దుర్మరణం
- వారిలో ఐదుగురు ఎంబీబీఎస్ విద్యార్థులు
- మరొకరు 14 ఏళ్ల స్థానిక బాలుడు
- మిగతా మృతుల వివరాలపై అస్పష్టత

## కిందకెళ్లిపోతోంది

- బయటికొచ్చిన పైలట్ ఆఖరి సందేశం
- 'మేడే.. మేడే.. మేడే..
- నో పవర్.. నో థ్రస్ట్.. గోయింగ్ డౌన్



## బనకచర్లపై మౌనం ఎందుకు?

- కేంద్రానికి లేఖ రాయని సీఎం.. ఉత్తమ్‌వి ఉత్తుత్తి మాటలు.. మాజీ మంత్రి హరీశ్‌రావు ధ్వజం
- అఖిలపక్ష సమావేశం పెట్టాలని.. శాసనసభలో తీర్మానం చేసి కేంద్రానికి పంపాలని డిమాండ్
- కేంద్ర మంత్రి రాసిన లేఖను చూపుతున్న హరీశ్‌రావు

అక్షర మేధ న్యూస్ హైదరాబాద్

ఎటువంటి అనుమతులు లేకుండా ఆంధ్రప్రదేశ్ చేపడుతున్న గోదావరి–బనకచర్ల ప్రాజెక్టును అడ్డుకోకుండా కాంగ్రెస్, భాజపాలు మౌనం దాల్చడం వెనుక కారణం ఏంటని మాజీ మంత్రి, భారాస ఎమ్మెల్యే టి.హరీశ్‌రావు ప్రశ్నించారు. బనకచర్ల - మిగతా2లో

## రాజకీయ నిఘా కోసమే ఎస్‌వోటీ



- సిట్ తాజా విచారణలో ప్రభాకర్‌రావు అంగీకారం!
- ప్రణీత్‌రావుకు ప్రత్యేక బాధ్యత అప్పగించానని వెల్లడి
- అనుమతులకు 'మావోయిస్టు' ముసుగు
- ఫోన్ ట్యాపింగ్ కేసు దర్యాప్తులో కీలక మలుపు

సూర్య హైదరాబాద్

ఫోన్ అక్రమ ట్యాపింగ్ వ్యవహారంలో ప్రధాన నిందితుడు, ఎస్ఐబీ మాజీ చీఫ్ ప్రభాకర్‌రావును ప్రశ్నిస్తుండటంతో కేసులో చిక్కుముడులు వీడుతున్నాయి. విశ్వసనీయ సమాచారం మేరకు రాజకీయ నిఘా కోసమే ఎస్ఐబీలో ప్రత్యేక విభాగాన్ని(ఎస్‌వోటీ) ఏర్పాటు - మిగతా2లో

## బీసీ సీఎం కావడానికి సమయం ఆసన్నమైంది

### టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ గౌడ్ వ్యాఖ్యలు

- దక్షిణాదిలో తెలుగు రాష్ట్రాల్లోనే బీసీలు సీఎం కాలేదు
- భవిష్యత్తులో ఈ అవకాశం వచ్చే అవకాశాలు గట్టిగా ఉన్నాయి
- బీసీలందరూ ఐక్యంగా ఉంటే రాజ్యాధికారం వస్తుందని వెల్లడి
- ఓబీసీల పోరుబాట పుస్తకావిష్కరణ సభలో ప్రసంగం
- హాజరైన ఎంపీ ఈటల, ఎమ్మెల్సీలు దాసోజు, అద్దంకి



# భూదాన్ దందా నిజమే!

హైదరాబాద్

రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం నాగారంలో భూదాన్ భూముల స్వాహాకు కబ్జాదారులు కుట్ర పన్నినట్టు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ తేల్చింది. అధికారుల అండతో సర్వే నం.181, 182కు సంబంధించి భూముల స్వాహాకు యత్నించినట్టు దర్యాప్తులో తేలిందని ఈడీ హైకోర్టులో దాఖలు చేసిన కౌంటర్ పిటిషన్‌లో పేర్కొంది. నాగారంలోని సర్వే నం.181, 182, 194, 195ల్లో భూదాన్ భూముల్లో అక్రమాలపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని గతంలో హైకోర్టులో పిటిషన్ దాఖలైంది. ఉన్నతాధికారులకు ఫిబ్రవరి, మార్చిల్లో ఫిర్యాదు చేసినా చర్యలు తీసుకోకపోవడంతో ఈ వ్యవహారంపై సీబీఐ, ఈడీతో దర్యాప్తు జరిపించాలంటూ మహేశ్వరం మండలానికి చెందిన బీర్ల మల్లేశ్ పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై విచారించిన జస్టిస్ సీవీ భాసర్‌రెడ్డి, ఈడీతోపాటు పలువురు ఐఏఎస్, ఐపీఎస్ అధికారులు, వారి బంధువులకు నోటీసులు జారీ చేశారు. కౌంటర్లు దాఖలు చేయాలని ఆదేశించడంతో ఈడీ తరపున అసిస్టెంట్ డైరెక్టర్ గజరాజ్‌సింగ్ ఠాకూర్ కౌంటర్ దాఖలు చేశారు. 2023 మార్చి 13న మహేశ్వరం పోలీసులు నమోదు చేసిన ఎఫ్ఐఆర్ ఆధారంగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తే కీలక విషయాలు వెలుగులోకి వచ్చాయని ఈడీ వివరించింది. దర్యాప్తులో సర్వే నం. 181, 182లోని 103 ఎకరాలు నవాబ్ హాజీఅలీఖాన్‌కు చెందినది కాగా, తన కుమారులైన ఫరూక్ అలీఖాన్, అక్బర్ అలీఖాన్‌లకు కానుకగా కొంత ఇవ్వగా 50 ఎకరాలు భూదాన్ బోర్డుకు ఇచ్చారని తెలిపింది. అయితే నవాబ్ కుమార్తె ఖాదరున్నీసా, ఆమె కుమారుడు మునావర్ ఖాన్‌తోపాటు మహమ్మద్ అబ్దుల్ రెహమాన్, మహమ్మద్ అబ్దుల్ అఖ్తర్, మహమ్మద్ అబ్దుల్ షకూర్, ఎం చంద్రయ్య తదితరులు కుట్రకు తెరతీసినట్టు తెలిపింది. నవాబుకు ఇద్దరు కుమారులు ఉన్నట్టు రెవెన్యూ రికార్డుల్లో ఉన్నప్పటికీ తాను ఒకరే వారసురాలుగా ఆమె సమర్పించిన అఫిడవిట్‌ను ఎమ్మార్వో పరిగణనలోకి తీసుకొని ధరణిలో నమోదు చేశారన్నారని పేర్కొంది. వీరందరూ కలిసి 2017లో భూదాన్ యజ్ఞ బోర్డు డీనోటిఫై చేసినట్టు నకిలీ, ఫోర్జరీ లేఖను సృష్టించి అధికారులకు సమర్పించారు. వాస్తవంగా ఇది భూదాన్ భూమిగా రికార్డుల్లో ఉన్నప్పటికీ కుట్రలో భాగంగా అధికారులు డీనోటిఫై చేశారు. 1956లో నవాబ్ హాజీఅలీఖాన్ 50 ఎకరాలను భూదాన్ బోర్డుకు ఇచ్చే లేఖను తహసీల్దార్‌కు అప్పగించారు. దీన్ని తహసీల్దార్ ఆమోదించి 1995లో నిషేధిత జాబితాలో చేర్చారు. సర్వే నం.81లో మిగిలిన భూమిని గైరాన్ సరారి భూములుగా ప్రభుత్వం ప్రకటించింది.

నవాబ్ హాజీఅలీఖాన్ 57 ఎకరాలను సర్వే నం.181/1, 2, 3, 5, 6, 182లో అక్బర్ అలీఖాన్, ఫరూఖ్ అలీఖాన్‌కు 1967–68లో మౌఖికంగా కానుకగా ఇవ్వగా, భూసంసరణల ట్రిబ్యునల్ దీన్ని ఆమోదించింది. ఈ భూమిని నవాబు కుమారులు 2005లో దస్తగిరి షరీఫ్‌కు, ముజాఫర్ హుస్సేన్‌కు విక్రయించారు. 2006లో నవాబ్ మృతి చెందారు. ఆ తర్వాత తొమ్మిది ఏండ్లకు ఒకసారిగా సర్వే నం.181, 182లో భూమిని తండ్రి కానుకగా ఇచ్చారంటూ తప్పుడు పార్టిషన్ అగ్రిమెంట్ డాక్యుమెంట్ పొందారు. దీన్ని ఆమోదించిన అధికారులు వారసత్వ, పాస్‌బుక్ జారీచేశారు. మ్యుటేషన్ కూడా కావడంతో ఈ భూమిని ప్రైవేటు వ్యక్తులకు విక్రయించేశారు. నకిలీ పత్రాలను సమర్పించిన ప్రైవేటు వ్యక్తులతో ప్రభుత్వ అధికారులు కుమ్మక్కై డీనోటిఫై చేశారు. వారసత్వం, డీనోటిఫికేషన్, మ్యుటేషన్‌కు అనుమతించడం, విక్రయానికి ఒప్పందాల్లో అధికారుల పాత్రపై వాంగ్మూలాలను ఈడీ రికార్డు చేసింది. ఇతర శాఖల నుంచి సమాచారం వచ్చాక అధికారులను మరోసారి విచారిస్తామని తెలిపింది. కుట్రలో భాగంగా ఫోర్జరీ పత్రాలు సమర్పించిన ఈ భూదాన్ భూభాగోతం విజయవంతంగా అమలుచేయడం వెనుక, తప్పుగా వారసత్వాన్ని అంగీకరించి ఆమోదించడం వెనుక గత తహసీల్దార్, కలెక్టర్ల పాత్ర ఉన్నట్టు పేర్కొంది. ఈ ప్రక్రియలో అధికారులు కీలకపాత్ర పోషించారని, ఇంకా దర్యాప్తు కొనసాగాల్సి ఉన్నదని ఈడీ నివేదించింది.

**షకూర్ కుటుంబం కొనుగోళ్లు అబద్ధం**

సర్వే నం.194, 195లోనూ అక్రమాలు జరిగినట్టు ఈడీ గుర్తించింది. సర్వే నం. 181, 182లపై మహేశ్వరం పోలీసులు ఎఫ్ఐఆర్ చేయడంతో తాము కూడా కేసు నమోదు చేసినట్టు తెలిపింది. అయితే, 194, 195 సర్వే నంబర్లకు సంబంధించి మహేశ్వరం పోలీసులు ఏ విధమైన ఎఫ్ఐఆర్‌నూ నమోదు చేయలేదని తెలిపింది. దీంతో తాము కూడా ఈ వ్యవహారంపై కేసు నమోదు చేయలేదని వివరించింది. పిటిషనర్ మల్లేశ్ వాంగ్మూలాన్ని నమోదు చేసినట్టు వెల్లడించింది. పిటిషనర్ ఇచ్చిన ఫిర్యాదు కాపీని గత నవంబర్‌లో డీజీపీకి పంపినట్టు వివరించింది. ఇప్పటివరకు పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేయలేదని చెప్పింది. సర్వే నం.194లో అబ్దుల్ షకుర్, కుటుంబసభ్యులు నవాబ్ హాజీ అలీఖాన్ నుంచి కొనుగోలు చేసినట్టు రికార్డులు చూపిస్తున్నాయని తెలిపింది. అయితే నవాబు నుంచి కొనుగోలు చేసిన అబ్దుల్ షకూర్ బంధువుల్లోని వారికి 11, 6, 2 ఏండ్ల వయస్సు ఉండటంపై సందేహాలు ఉన్నాయని ఈడీ చెప్పింది. ఇప్పటికే తప్పుడు డాక్యుమెంట్లతో కొనుగోలు వ్యవహారాలకు సంబంధించి అబ్దుల్ షకూర్‌పై రెండు కేసులు నమోదయ్యాయని గుర్తు చేసింది. 1957–58లో నవాబ్ హాజీ అలీఖాన్‌కు సర్వే నం. 181, 182, 194, 195లో 779.7 ఎకరాలుండగా 564.91 ఎకరాలను కౌలుదారులకు విక్రయించారని తెలిపింది. సర్వే నం. 195లో 38.24 ఎకరాలు, మరో 57.22 ఎకరాలు జబర్దస్త్‌ఖాన్‌కు, మహమ్మద్ ఆలమఖాన్‌కు విక్రయించారని ఈడీ వివరించింది. 103 ఎకరాలను కుమారులకు, భూదాన్ బోర్డుకు కానుకగా ఇచ్చారని, 1992కు ముందే నవాబు భూమిని అంతా విక్రయించి, పంపిణీ కూడా చేశారని, కాబట్టి 1992లో అబ్దుల్ షకూర్ కుటుంబసభ్యులు కొనుగోలు చేశారన్నది నిజం కానట్టు స్పష్టమవుతున్నదని వివరించింది. తప్పుడు మ్యుటేషన్ వల్ల 11 భూ లావాదేవీలు జరిగాయి. దీనివల్ల ప్రభుత్వానికి రూ.17.5 కోట్ల మేరకు నష్టం జరిగింది. భూమి ప్రైవేట్ బిల్డర్ల వశం అయ్యింది. ప్రైవేటు వ్యక్తుల చేతుల్లోకి భూదాన్ భూములు వెళ్లాయి. కోట్ల రూపాయల విలువైన భూధాన్ బోర్డ్ భూముల అన్యాక్రాంతం వెనుక ఉన్న వారి బాగోతాలను బట్టబయలు చేయడానికి మరింత లోతుగా దర్యాప్తు చేయాల్సి ఉంది.. అని ఈడీ దాఖలు చేసిన కౌంటర్ పిటిషన్‌లో హైకోర్టుకు వివరించింది.

**17.5 కోట్ల నష్టంపై ఎఫ్ఐఆర్**

దస్తగిరి షరీఫ్ ప్రైవేట్ ఫిర్యాదు ఆధారంగా మహేశ్వరం పోలీసులు 2023 మార్చి 13న ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. ఖాదరున్నీసా, మహమ్మద్ మునావర్‌ఖాన్, బొబ్బిలి దామోదర్‌రెడ్డి, బొబ్బిలి విశ్వనాథరెడ్డి, ఎన్ సంతోష్‌కుమార్, కొండపల్లి శ్రీధర్‌రెడ్డి మోసపూరితంగా భూమిని రిజిస్ట్రేషన్ చేసుకున్నారని కేసు నమోదైంది. గత మండల రిజిస్ట్రార్ ఆర్వీ జ్యోతి సహకారంతో విక్రయాలు చేశారని ఫిర్యాదుదారు పేర్కొన్నారు. నవాబ్ హాజీ అలీఖాన్ నుంచి కానుకగా పొందిన కుమారులు మహమ్మద్ అక్బర్ అలీఖాన్, మహమ్మద్ ఫరూఖ్ అలీఖాన్ నుంచి వీరిద్దరు భూమి కొనుగోలు చేశారు. అయితే 2006లో అప్పటి ఏపీ ప్రభుత్వం సర్వే నం.181లో మొత్తం భూమి భూదాన్ భూములుగా నోటిఫై చేయగా దస్తగిరి హైకోర్టును ఆశ్రయించి స్టే పొందారు. వారసురాలుగా ఖాదరున్నీసా, ఆమె కుమారుడు మునావర్ ఖాన్ 10.12 ఎకరాలు విక్రయించగా దస్తగిరి సివిల్ సూట్ దాఖలు చేసి ఇంజంక్షన్ ఉత్తర్వులు పొందారు. ఖాదరున్నీసా, మునావర్ మోసపూరితంగా మ్యుటేషన్ చేయించుకుని 11 విక్రయ ఒప్పందాలు చేశారు. ప్రభుత్వ భూమిగా నోటిఫై అయిన 40 ఎకరాలను విశ్వనాథ్‌రెడ్డి, ఎన్ సంతోష్‌కుమార్‌కు రూ.13.57 కోట్లుకు విక్రయించారు. వీరిద్దరు ఈ భూమిని రూ.17.50 కోట్లకు ఈపీఐఎల్‌కు విక్రయించారు. కుట్రలో భాగంగా నకిలీ, ఫోర్జరీ డాక్యుమెంట్లతో ప్రభుత్వ భూమి ప్రైవేటు బిల్డర్ పరమైంది. వీరి కుట్రతో రూ.17.50 కోట్ల మేర ప్రభుత్వానికి నష్టం జరిగినట్టు ఎఫ్ఐఆర్ నమోదైంది.

# హాలీవుడ్‌కు వేదికవ్వాలి

-మొదటిపేజీ తరువాయి

వాయిదా పడుతూ వచ్చింది. రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఏర్పాటయ్యాక సినీ అవార్డుల ప్రదానంపై నిర్ణయం తీసుకుంది. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన పదేళ్ల తరువాత ఇవాళ గద్దర్ పేరుతో అవార్డులు అందిస్తున్నాం' అని అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి పాల్గొన్నారు.

**సినీ పరిశ్రమ అభివృద్ధికి ఒక అధ్యాయం**

'భారతీయ సినీ పరిశ్రమ అంటే తెలుగు సినీ పరిశ్రమ. తెలుగు సినీ పరిశ్రమకు హైదరాబాద్ వేదికైంది. రాష్ట్ర ప్రభుత్వం కొంత కఠినంగా కనిపించినా అది మీ అభివృద్ధి కోసమే. తెలుగు సినీ పరిశ్రమకు ఏం కావాలో నాకు చెప్పండి. రాష్ట్ర ప్రభుత్వం మీకు అండగా ఉంటుంది. మరో 22 ఏళ్లు నేను క్రియాశీల రాజకీయాల్లో ఉంటా. నేను ఏ హోదాలో ఉన్నా సినీ పరిశ్రమ అభివృద్ధికి సహకరిస్తా. ఐటీ పరిశ్రమలాగే సినీ పరిశ్రమను ప్రోత్సహిస్తాం. 2047 విజన్ డాక్యుమెంట్‌లో సినీ పరిశ్రమ అభివృద్ధికి ఒక అధ్యాయం కేటాయిస్తాం. నేను ఇటీవల నీతి అయోగ్ సమావేశంలో ప్రధాని మోదీకి తెలంగాణ విజన్ గురించి వెల్లడించాను. 2047 నాటికి రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను 3 ట్రిలియన్ డాలర్లకు చేరుస్తాం. ఇప్పటివరకు నేను అనుకున్నవన్నీ సాధించాను. ఇది కూడా సాధ్యమవుతుందని 100 శాతం నమ్మకం ఉంది. తెలుగు సినీ పరిశ్రమలో ఇప్పుడు నాలుగో తరం కొనసాగుతోంది. గద్దరన్న అంటే ఒక విప్లవం.. ఒక వేగుచుక్క.. ఆయనే మాకు ఒక స్ఫూర్తిం. ఆ స్ఫూర్తితోనే మేం పోరాటాలు చేశాం. తెలంగాణ అభివృద్ధికి మీ అందరి సహకారం ఉండాలని కోరుతున్నా' అనీ రేవంత్‌రెడ్డి అన్నారు.

**గద్దర్ ఫౌండేషన్‌కు రూ.3 కోట్లు**

గద్దర్ ఆలోచనలు, ఆశయాలను ముందుకు తీసుకెళ్లేందుకు గద్దర్ ఫౌండేషన్‌కు ప్రభుత్వం రూ.3 కోట్లు మంజూరు చేసింది. ఫౌండేషన్‌కు అవసరమైన నిధులు కేటాయిస్తామని గతంలో గద్దర్ జయంతి వేడుకల్లో సీఎం రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు. ఈ మేరకు నిధులు మంజూరు చేస్తూ రాష్ట్ర భాషా, సాంస్కృతిక శాఖ శనివారం ఉత్తర్వులు జారీ చేసింది. తెలంగాణ ఉద్యమం, సాంస్కృతిక రంగంపై తనదైన ముద్ర వేసిన గద్దర్ సేవలకు గుర్తింపుగా ఆయన జయంతిని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా జరుపుతోంది. ఇక ముందు గద్దర్ జయంతి వేడుకల కార్యక్రమాల నిర్వహణలోనూ గద్దర్ ఫౌండేషన్‌కు భాగస్వామ్యం కల్పిస్తూ మరో ఉత్తర్వును ప్రభుత్వం జారీ చేసింది.

# బీసీ సీఎం కావడానికి సమయం ఆసన్నమైంది

నాంపల్లి (హైదరాబాద్)

రాష్ట్రంలో బీసీలు ముఖ్యమంత్రి కావడానికి సమయం ఆసన్నమైందని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. 'బీసీలకు సీఎం పదవి వచ్చే రోజులు ముందున్నాయి. వస్తాయి కూడా. ఆ సమయం దగ్గరైంది. బీసీలందరూ ఐక్యంగా ఉంటేనే రాజ్యాధికారం వస్తుంది. ఈ పదవి కోసం ఏళ్లు గడిచాయి. 80ఏళ్లుగా అడుగుతున్నాం. దక్షిణాదిలో చాలా రాష్ట్రాల్లో బీసీలు ముఖ్యమంత్రులయ్యారు. కేరళ, కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాల్లో బీసీ ముఖ్యమంత్రులు అయ్యారు. కానీ మన తెలుగు రాష్ట్రాల్లోనే కాలేదు. ఈ అవకాశం భవిష్యత్తులో వస్తుంది. వచ్చే అవకాశాలు గట్టిగా ఉన్నాయి. ఇవాళో, రేపో, మాపో అని చెప్పలేను కానీ భవిష్యత్తులో అవకాశం వస్తుందని గట్టి చెప్తున్నాను. ఆ ఆకాంక్ష, కోరిక మన వర్గాల్లో ఎక్కువగా ఉంది' అని అన్నారు. శనివారం తెలుగు విశ్వవిద్యాలయంలో జరిగిన ఓబీసీల పోరుబాట పుస్తకావిష్కరణ కార్యక్రమంలో మహేశ్ గౌడ్ ప్రసంగించారు. రాజకీయంగా మనకు కావాల్సింది ఆ పదవులు ఈ పదవులు కాదని, రాష్ట్రంలో ముఖ్యమైన పదవి రావాలని అన్నారు.

**ఈటల లీడ్ చేస్తే కేంద్రాన్ని అడుగుదాం..**

బీసీలంతా కులాలు పక్కనపెట్టి, రాజకీయ పార్టీలకు అతీతంగా హక్కుల కోసం ఉద్యమించాలని మహేశ్ గౌడ్ కోరారు. రాష్ట్రంలో సీఎం రేవంత్ రెడ్డి సారథ్యంలో జరిగిన కుల గణన సర్వే శాస్త్రీయంగా ఉందన్నారు. బీసీలకు విద్య, ఉద్యోగ, రాజకీయాల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ చట్టసభల్లో రెండు బిల్లులను ఆమోదించామన్నారు. 'ఎంపీ ఈటల రాజేందర్‌కు విజ్ఞప్తి చేస్తున్నాం. మీ ప్రభుత్వం కేంద్రంలో ఉంది. మీరు లీడ్ చేస్తే మీ నాయకత్వంలో మేమంతా ఢిల్లీకి రావడానికి సిద్ధంగా ఉన్నాం. అందరం కలిసి ఈ బిల్లులను తొమ్మిదో షెడ్యూల్‌లో చేర్చడానికి ప్రయత్నం చేద్దాం. కేంద్రంపై ఒత్తిడి తెద్దాం. కేంద్ర మంత్రిగా మన రాష్ట్రం నుంచి బండి సంజయ్ ఉన్నారు. అందరం కలిసి వెళ్దాం. మా ముఖ్యమంత్రిని తీసుకొస్తాను.. ప్రధానమంత్రి అపాయింట్‌మెంట్ తీసుకోండి. అక్కడ విజయం సాధిస్తే అందరికీ ఆ వాటా పొందేందుకు అవకాశం మెండుగా ఉంటుంది' అని అన్నారు.

**రాజ్యాధికారమే అంతిమ లక్ష్యం కావాలి**

ఓబీసీల పోరుబాట పుస్తకాన్ని మధ్యప్రదేశ్ ప్రజారోగ్య శాఖ ముఖ్యకార్యదర్శి పి.నరహరి, హైకోర్టు న్యాయవాది పృథ్వీరాజ్ రచించారు. కార్యక్రమంలో పి.నరహరి మాట్లాడుతూ.. రాజ్యాధికారమే ఓబీసీల అంతిమ లక్ష్యం కావాలని, ఆ దిశుగా ఓబీసీలందరూ సంఘటితం కావాలని పిలుపునిచ్చారు. దేశమంతటా ప్రస్తుతం బీసీల గురించే చర్చ జరుగుతోందని, తెలంగాణలోనూ బీసీల గురించి యువత, మేధావులు ఆలోచిస్తున్నారని చెప్పారు. దేశంలోని 80 కోట్ల ఓబీసీల ఆశయాలు, ఆశలు, సమస్యలు, వాటి పరిష్కారాలపై ఓబీసీల పోరుబాట పుస్తకాన్ని రచించినట్లు తెలిపారు.

**భరోసా కల్పించే నాయకత్వం రావాలి: ఈటల**

సమాజహితం కోసం ఐఏఎస్ అధికారి పి.నరహరి ఓబీసీల పోరుబాట పుస్తకాన్ని రాయడం అభినందనీయమని ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు. రాజ్యాంగ స్ఫూర్తిని పాలకులు సంపూర్ణంగా అమలు చేయడంతోనే ఏబీసీడీ వంటి ఉద్యమాలు తలెత్తుతున్నాయని చెప్పారు. బీసీల్లో చైతన్యం, సామాజిక స్పృహ ఉందని, బలహీన వర్గాలకు తాను ఉన్నానంటూ భరోసా కల్పించే నాయకత్వమే రావాలని ఆకాంక్షించారు. అగ్రకుల ఆధిపత్యాన్ని సవాలు చేస్తూ తమిళనాడులో పెరియార్ రామస్వామి నాయకర్ ప్రారంభించిన నల్ల చొక్కాల ఉద్యమం ఘన విజయం సాధించిందని, ఇలాగే తెలుగు రాష్ట్రాల్లో కూడా మరో నల్ల చొక్కా ఉద్యమం రావాల్సిన తరుణం ఆసన్నమైందని మాజీ డీజీపీ డాక్టర్ జె.పూర్ణచంద్రరావు అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీలు దాసోజు శ్రవణ్, అద్దంకి దయాకర్, టీఎస్ఎండీసీ చైర్మన్ అనిల్‌కుమార్, రిటైర్డ్ ఐఏఎస్ అధికారి చిరంజీవులు, బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్‌గౌడ్ పాల్గొన్నారు.

## ఆపరేషన్ సిందూర్‌తో వాయుసేన శక్తి చూపాం

-మొదటిపేజీ తరువాయి

చీఫ్ మార్షల్ ఏపీ సింగ్ శిక్షణ పూర్తిచేసుకున్న కేడెట్లకు రాష్ట్రపతి కమిషన్‌ను(అధికారిక బ్యాడ్జీలను) ప్రదానం చేశారు. వీరితోపాటు భారత నౌకాదళం నుంచి తొమ్మిది మంది అధికారులు, కోస్ట్‌గార్డ్స్ నుంచి ఏడుగురు, వియత్నాం నుంచి ఒకరు విజయవంతంగా శిక్షణ పూర్తి చేసుకున్నారు. ఈ సందర్భంగా వివిధ రంగాలలో అసాధారణ ప్రతిభ కనబరిచిన కేడెట్లకు పతకాలు అందజేశారు. అనంతరం ఏపీ సింగ్ కేడె ట్లను ఉద్దేశించి మాట్లాడుతూ, యువ అధికారులు దేశ సేవకు అంకితం కావాలని పిలుపునిచ్చారు. దేశానికి ఏదైనా ముప్పు సంభవించినప్పుడు దానిని ఎదుర్కోవడానికి మొదటి వరుసలో భారత వాయుసేన ఉంటుందని ఆయన పేర్కొన్నారు. కాగా, తాను భారత వాయుసేనలో చేరి శుక్రవారంతో 40 ఏళ్లు పూర్తయినట్టు ఏపీ సింగ్ ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. యువ అధికారులకు విజయవంతంగా శిక్షణ ఇచ్చిన ఎయిర్ ఫోర్స్ అకాడమీ అధికారులు, సిబ్బందిని ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో వాయుసేన అధికారుల ప్రదర్శన ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ట్రైనింగ్ కమాండ్ ఎయిర్ ఆఫీసర్ కమాండింగ్%–%ఇన్%–%చీఫ్ ఎయిర్ మార్షల్ తేజిందర్ సింగ్, ఎయిర్ ఫోర్స్ అకాడమీ కమాండెంట్ ఎయిర్ మార్ష ల్ పీకే వోహ్రా ఇతర ఎయిర్‌ఫోర్స్ అధికారులు, కేడెట్ల కుటుంబ సభ్యులు ఇందులో పాల్గొన్నారు.

## రాజకీయ నిఘా కోసమే ఎస్వోటీ

-మొదటిపేజీ తరువాయి

చేశానని ప్రభాకర్‌రావు అంగీకరించినట్లు తెలిసింది. ఈ పని చేసేందుకే ప్రణీత్‌రావును ఎస్ఐబీకి తీసుకొచ్చానని చెప్పినట్లు సమాచారం. ప్రధానంగా భారాసకు వ్యతిరేకంగా ఉన్న వారిని లక్ష్యంగా చేసుకొని వారికి సంబంధించిన ఫోన్లలో సంభాషణలను అక్రమంగా వినే ఉద్దేశంతోనే ప్రణీత్‌రావు ఆధ్వర్యంలో స్పెషల్ ఆపరేషన్ టార్గెట్(ఎస్వోటీ) విభాగాన్ని ఏర్పాటు చేసినట్లు సిట్‌కు వివరించినట్లు తెలిసింది. కేవలం రాజకీయ నిఘా కోసమే ఈ విభాగం పనిచేసిందని తెలిపినట్లు సమాచారం. ఈ నేపథ్యంలోనే ఇదంతా ఎవరి ప్రోద్బలంతో చేయాల్సి వచ్చిందనే కోణంలో సిట్ తాజాగా దర్యాప్తు చేస్తోంది. తగిన ఆధారాలు లభిస్తే రాజకీయంగా సంచలనాలు వెలుగు చూసే అవకాశం కనిపిస్తోంది. ప్రభాకర్‌రావును ఇప్పటికే రెండు విడతలుగా విచారించిన సిట్.. శనివారం మూడో విడత సుదీర్ఘంగా మాట్లాడి వివరాలు రాబట్టింది.

**డబ్బులు.. ఔషధాలు.. ఆయుధాలు..**

ముఖ్యంగా 2023 శాసనసభ ఎన్నికలకు ముందు భారాసకు వ్యతిరేకంగా ఉన్న వారితో సహా ఇతర ప్రముఖుల ఫోన్లపై ఎస్వోటీ నిఘా ఉంచేందుకు అనుమతులెలా వచ్చాయని సిట్ ఆరా తీయడంతో చాలా విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. నిఘా ఉంచాల్సిన ఫోన్ నంబర్ల జాబితాలు.. డెజిగ్నేటెడ్ అథారిటీ హోదాలో ప్రభాకర్‌రావు పేరుతోనే ఉన్నతాధికారులకు వెళ్లేవి. ఆ ఫోన్ నంబర్లపై ఎందుకు నిఘా ఉంచాలని తెలిపే సమయంలో 'మావోయిస్టు' ముసుగు వాడారు. మావోయిస్టులకు డబ్బులు, ఔషధాలు, ఆయుధాలు సరఫరా చేస్తున్నారంటూ ప్రముఖులందరికీ ముద్ర వేశారు. ఉన్నతాధికారులూ ఆ ఫోన్ల జాబితాలకు ఆమోదం తెలిపారు. అనంతరం ప్రభాకర్‌రావు బృందం ఆ జాబితాలనే సర్వీస్ ప్రొవైడర్లకు పంపింది. అలా విన్న ఫోన్ల కాల్ రికార్డులను నిక్షిప్తం చేసిన హార్డ్‌డిస్క్‌లనే ఎన్నికల ఫలితాల తర్వాత ధ్వంసం చేసింది.

**ప్రణీత్‌రావు పొరపాటు.. ప్రభాకర్‌రావుకు గ్రహపాటు**

ప్రణీత్‌రావు చేసిన పొరపాటు ప్రభాకర్‌రావుకు గ్రహపాటుగా మారినట్లు కనిపిస్తోంది. 2023 డిసెంబరులో ప్రభాకర్‌రావు బృందం తమ సెల్‌ఫోన్లు, కంప్యూటర్లలోని డేటాను పకడ్బందీగా డిలీట్ చేసింది. మరోవైపు ఈ బృందం ధ్వంసం చేసి మూసీలో పడేసిన హార్డ్‌డిస్క్‌లను వెలికితీసి ఎఫ్ఎస్ఎల్ ద్వారా విశ్లేషించినా విలువైన సమాచారమేదీ లభ్యం కానట్లు తెలిసింది. అయితే ప్రణీత్‌రావు 2023 జూన్ వరకు తాను వినియోగించిన ఫోన్‌లోని డేటాను డిలీట్ చేయడం మరిచిపోయారు. ఎఫ్ఎస్ఎల్ విశ్లేషణ క్రమంలో ఆ ఫోన్‌లో సేవ్ చేసిన రాజకీయ నేతల సంభాషణలు తాజాగా సిట్ చేతికి అందాయి. భాజపాలో ఉన్న ఒక మాజీ ఎంపీ, అలాగే సిద్దిపేటకు చెందిన ఒకరి సంభాషణలు ఆ ఫోన్‌లో బహిర్గతమయ్యాయి. దీంతో రాజకీయ నిఘా జరిగిందనేందుకు కీలక ఆధారాలు లభ్యమైనట్లయింది. ప్రస్తుతం వీటి గురించి ప్రభాకర్‌రావు సమాధానం చెప్పాల్సి ఉంది.

**నేటి నుంచి బాధితుల వాంగ్మూలాల నమోదు**

సిట్ అధికారులు శనివారం ప్రభాకర్‌రావును సుమారు 9 గంటలపాటు విచారించారు. ఈనెల 17న మరోసారి విచారణకు రావాలని ఆదేశించారు. ఆయన సెల్‌ఫోన్లను జప్తు చేయాలని సిట్ నిర్ణయించింది. మరోవైపు ఆదివారం నుంచి బాధితుల వాంగ్మూలాలను నమోదు చేయనుంది.

## బనకచర్లపై మౌనం ఎందుకు?

-మొదటిపేజీ తరువాయి

ప్రాజెక్టు ప్రీ ఫీజిబిలిటీ నివేదికను కేంద్ర జల సంఘం భాగస్వామ్య రాష్ట్రాలకు పంపిందని, ఈ నెలాఖరున ఏపీ టెండర్లు నిర్వహించేందుకు సిద్ధమవుతున్నా నిలువరించకుండా రాష్ట్ర ప్రభుత్వం మొద్దు నిద్రపోతోందని విమర్శించారు. శనివారం హైదరాబాద్‌లోని భారాస ప్రధాన కార్యాలయం తెలంగాణ భవన్‌లో బనకచర్ల ప్రాజెక్టుతోపాటు పలు అంశాలపై ఆయన పవర్ పాయింట్ ప్రజంటేషన్ ఇచ్చారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. పోతిరెడ్డిపాడు ద్వారా కృష్ణా జలాలను తరలించినట్లుగానే బనకచర్లతో గోదావరి జలాల విషయంలో కుట్రలు చేస్తున్నారని ఆరోపించారు. "కేటీఆర్‌పై కేసులు పెట్టడం, ప్రతిపక్ష నేతలను ఇబ్బందులకు గురిచేయడం, నిత్యం ప్రజల దృష్టిని మళ్లించే రాజకీయాలు చేయడం తప్ప సీఎం రేవంత్‌రెడ్డికి రాష్ట్ర ప్రయోజనాలు పట్టవు. నాడు బాబ్లీ విషయంలో రెండు టీఎంసీల కోసం మహారాష్ట్రతో చంద్రబాబు పోరాటం చేశారు. గోదావరి బోర్డు, ఎపెక్స్ కౌన్సిల్ ఆమోదం లేకుండానే ఏపీ నిర్మిస్తున్న 200 టీఎంసీల అక్రమ ప్రాజెక్టుపై రేవంత్‌రెడ్డి ఎందుకు పోరాటం చేయడం లేదు? పాత దోస్తానాలు, బంధాలు, గురు దక్షిణ కోసం మౌనంగా ఉంటున్నారా? నాడు కాళేశ్వరంతోపాటు పలు ప్రాజెక్టులను అడ్డుకోవాలంటూ ఏపీ ప్రభుత్వం కేంద్రానికి లేఖలు రాసింది. ఇప్పుడు బనకచర్లపై కేంద్రానికి తెలంగాణ సీఎం ఎందుకు లేఖ రాయడం లేదు?

**8 మంది భాజపా ఎంపీలు ఉండ ఎందుకు స్పందించడం లేదు?**

నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌వి ఉత్తుత్తి మాటలే తప్ప చేతలు లేవు. నేను గతంలో ఆరోపణలు చేస్తే పాత తేదీతో లేఖ రాసి విడుదల చేశారు. ఇప్పుడు కూడా నేను ప్రజంటేషన్ ఇవ్వడంతో ముందు రోజు తేదీ వేసి లేఖ రాశారు. గత నెల 23న ఏపీ.. సీడబ్ల్యూసీకి లేఖ రాసింది. కేంద్ర మంత్రి సీఆర్ పాటిల్ మాత్రం తమకు ప్రాజెక్టు వివరాలేవీ రాలేదని కిందటి నెల 28న లేఖ రాశారు. ఇకనైనా రాష్ట్ర ప్రభుత్వం అఖిలపక్ష సమావేశం నిర్వహించాలి. శాసనసభను సమావేశపరచాలి. తీర్మానం చేసి కేంద్రానికి పంపాలి. లేదంటే భారాసనే ప్రజాపోరాటానికి దిగుతుంది. న్యాయపోరాటం చేస్తుంది. కాళేశ్వరం రుణాలకు పరిమితి విధించి కోత వేసిన కేంద్రం ఏపీలోని పోలవరానికి నిధులు భరిస్తూనే.. రుణ పరిమితిని ఎత్తివేస్తామని చెప్పింది. తెలంగాణకు ఒక న్యాయం... ఏపీకి ఒక న్యాయమా? రాష్ట్రంలోని ఇద్దరు కేంద్ర మంత్రులు సహా ఎనిమిది మంది భాజపా ఎంపీలు ఉండి ఎందుకు స్పందించడం లేదు? 200 టీఎంసీల గోదావరి జలాలను బనకచర్లకు తీసుకువెళ్తే ట్రైబ్యునల్ అవార్డు ప్రకారం ఎగువ రాష్ట్రాలకు వాటా రావాలి. పోలవరం నుంచి మళ్లింపునకు సంబంధించిన వాటా కూడా కలిపితే తెలంగాణకు 157.5 టీఎంసీలు రావాలి కదా... ఎందుకు రాష్ట్రం ప్రశ్నించడం లేదు? కృష్ణా జలాల వినియోగం, పరిరక్షణలోనూ ప్రభుత్వం విఫలమైంది. శ్రీశైలం కుడి ప్రధాన కాలువ లైనింగ్‌ను అడ్డుకోలేక పోతోంది" అని హరీశ్‌రావు విమర్శించారు.

# 274కు పెరిగిన మృతుల సంఖ్య

**అహ్మదాబాద్/న్యూఢిల్లీ**

ఎయిరిండియా విమాన ప్రమాదంలో మరణించిన వారి సంఖ్య 274కు పెరిగింది. గురువారం మధ్యాహ్నం అహ్మదాబాద్‌లో జరిగిన ఈ ఘోర దుర్ఘటనలో విమానంలోని 242 మందిలో ఒక్కరు మినహా అంతా దుర్మరణం పాలవడం తెలిసిందే. విమానం రన్‌వే సమీపంలోని బీజే మెడికల్ కాలేజీ క్యాంటీన్, బాయ్స్ హాస్టల్ భవనాలపై పడి పేలిపోవడమే గాక మరో రెండు పరిసర భవనాలకు కూడా నిప్పంటుకుంది. దాంతో వాటిలో ఉన్నవారిలోనూ చాలామంది చనిపోయారు. వారి సంఖ్య 33గా శనివారం తేలింది. ఇదే తుది సంఖ్యా, లేక మృతుల సంఖ్య మరింత పెరుగుతుందా అన్నది చూడాల్సి ఉంది. ఎందుకంటే ప్రమాద సమయంలో మెస్, హాస్టల్ భవనాల్లో కనీసం 40 మందికి పైగా వైద్య విద్యార్థులున్నట్టు కాలేజీ వర్గాలు శనివారం తెలిపాయి. వారికి తోడు పలువురు స్థానికులు కూడా ఉన్నట్టు వెల్లడించాయి. అహ్మదాబాద్ సివిల్ ఆస్పత్రికి ఇప్పటిదాకా 270 మృతదేహాలు వచ్చినట్టు బీజే మెడికల్ కాలేజీ జూనియర్ డాక్టర్ల సంఘం అధ్యక్షుడు డాక్టర్ ధవల్ గమేతీ తెలిపారు. మృతుల్లో ఐదుగురు ఎంబీబీఎస్ విద్యార్థులని గురువారమే తేలడం తెలిసిందే. అక్కడ టీ స్టాల్ నడిపే కుటుంబానికి చెందిన ఆకాశ్ పాట్నీ అనే 14 ఏళ్ల బాలుడు కూడా చనిపోయినట్టు తాజాగా ధ్రువీకరణ అయింది. మిగతా 27 మందిలో వైద్యులు, వైద్య విద్యార్థులు, ఇతరులు ఎంతమంది అన్నదానిపై స్పష్టత రావాల్సి ఉంది. ప్రమాదంలో నాలుగు భవనాలు బాగా దెబ్బతిన్నట్టు కాలేజీ డీన్ మీనాక్షీ పారిఖ్ వెల్లడించారు. "దర్యాప్తు నిమిత్తం బాయ్స్ హాస్టల్ భవనాలను ఖాళీ చేయిస్తున్నాం. ఇప్పటికే 200 మంది విద్యార్థులకు పైగా ఖాళీ చేసి ఇళ్లకు వెళ్లిపోయారు. ఈ నేపథ్యంలో జరుగుతున్న, జరగబోయే ఎంబీబీఎస్ ఇంటర్నల్ పరీక్షలను వాయిదా వేస్తున్నాం"అని ప్రకటించారు. హాస్టల్ భవనంపై చిక్కిన విమానం తోక భాగం నుంచి శనివారం ఉదయం ఒక మృతదేహాన్ని వెలికితీశారు. అది ఎయిర్‌హొస్టెస్‌దిగా తేల్చారు.

**కొనసాగుతున్న డీఎన్ఏ పరీక్షలు**

ప్రమాదంలో మృతదేహాలు పూర్తిగా కాలిపోయిపోవడం తెలిసిందే. గుర్తుపట్టే స్థితిలో ఉన్న 8 మృతదేహాలను ఇప్పటికే కుటుంబీకులకు అప్పగించారు. మిగతా వాటికి డీఎన్ఏ పరీక్షలు కొనసాగుతున్నాయి. శనివారానికి 11 మృతదేహాలను గుర్తించారు. మృతుల కుటుంబాలకు సాంత్వన కలిగించేందుకు కౌన్సెలర్లను అందుబాటులో ఉంచారు. మరణించిన విమాన ప్రయాణికుల కుటుంబాలకు టాటా గ్రూప్ రూ.కోటి చొప్పున పరిహారం ప్రకటించడం తెలిసిందే.



**బోయింగ్ విమానాల్లో భద్రతా తనిఖీలు**

ప్రమాదం నేపథ్యంలో డీజీసీఏ ఆదేశాల మేరకు 26 బోయింగ్ 787%–%8, ఏడు 787%–%9 సిరీస్ విమానాలను భద్రతాపరంగా క్షుణ్నంగా తనిఖీ చేస్తున్నట్టు ఎయిరిండియా ప్రకటించింది. ఇప్పటిదాకా 9 విమానాల్లో తనిఖీలు పూర్తయినట్టు వెల్లడించింది. తనిఖీల కారణంగా పలు ఎయిరిండియా విమానాల రాకపోకలు ఆలస్యమవుతాయని తెలిపింది. ప్రమాదానికి గురైన బోయింగ్ 787%–%8 విమానానికి వచ్చే డిసెంబర్‌లో సమగ్ర తనిఖీలు జరగాల్సి ఉంది. దాన్ని చివరిసారిగా 2023 జూన్‌లో క్షుణ్నంగా తనిఖీ చేశారు. కుడివైపు ఇంజన్‌ను గత మార్చిలో ఓవరాలింగ్ చేశారు.

**వీడియో తీసిన టీనేజర్‌ను విచారించిన పోలీసులు**

ఎయిరిండియా విమాన ప్రమాద వీడియో ప్రపంచవ్యాప్తంగా వైరల్ కావడం తెలిసిందే. ఆర్యన్ 17 ఏళ్ల బాలుడు తన మొబైల్‌తో ఆ వీడియో తీశాడు. దర్యాప్తులో భాగంగా సాక్షిగా అహ్మదాబాద్ క్రైం బ్రాంచ్ పోలీసులు అతని స్టేట్‌మెంట్‌ను నమోదు చేసుకున్నారు. తాను వీడియో రికార్డు చేయడం మొదలు పెట్టిన 24 సెకన్లలోనే విమానం కూలినట్టు ఆర్యన్ మీడియాకు తెలిపాడు. "కళ్లముందే జరిగిన ప్రమాదంతో విపరీతంగా భయపడిపోయా. చాలాసేపటిదాకా కనీసం సరిగా మాట్లాడలేకపోయా. వీడియోను మొదట నా సోదరికి చూపించా. తర్వాత మా నాన్నకు చెప్పా. కళ్లు మూసినా, తెరిచినా విమాన ప్రమాదమే గుర్తుకొస్తోంది. మేముండే ఈ ప్రాంతం ప్రమాదకరమైనదిగా కనిపిస్తోంది. ఇక్కడ ఉండాలని లేదు"అని చెప్పుకొచ్చాడు. ఆర్యన్ ఆ రోజంతా ఏమీ తినలేదని, రాత్రంతా నిద్ర కూడా పోలేకపోయాడని అతని తల్లి చెప్పింది.

**రెండుసార్లు వాయిదా వేసుకుని.. రూపానీ మృత్యుప్రయాణం!**

విమాన ప్రమాదంలో దుర్మరణం పాలైన గుజరాత్ మాజీ సీఎం విజయ్ రూపానీ వాస్తవానికి మే 19నే లండన్ వెళ్లాల్సింది. అసెంబ్లీ ఉప ఎన్నిక పనుల కారణంగా టికెట్ రద్దు చేసుకుని ప్రయాణాన్ని జూన్ 5కు వాయిదా వేసుకున్నారు. తర్వాత అదీ రద్దు చేసుకుని జూన్ 12న ప్రమాదం బారిన పడిన ఏఐ171లోనే టికెట్ బుక్ చేసుకున్నారు. అలా విధి ఆయనను మృత్యుముఖానికి నడిపించింది. 2డి నంబర్ సీట్‌లో కూచున్న ఆయన ప్రమాదం అనంతరం చెలరేగిన మంటల్లో చిక్కి మరణించారు.

# ఆదాయం ఆశల పల్లకీలో..



దేశంలోని 74 శాతం గ్రామీణ కుటుంబాలు రాబోయే ఒక ఏడాదిలో తమ ఆదాయం గణనీయంగా వృద్ధి చెందుతుందని ఆశిస్తున్నట్లు 'నాబార్డ్' (నేషనల్ బ్యాంక్ ఫర్ అగ్రికల్చర్ అండ్ రూరల్ డెవలప్‌మెంట్) తాజా సర్వే వెల్లడించింది. 2025 మే నెలలో జరిగిన ఆ సర్వే ప్రకారం – ఈ 74 శాతం అన్నది గత మార్చిలో 72 శాతంగా నమోదైంది. 2024 సెప్టెంబర్‌లో నాబార్డ్ ద్వైమాసిక 'రూరల్ ఎకనమిక్ కండిషన్స్ అండ్ సెంటిమెంట్స్ సర్వే (ఆర్.ఇ.సి.ఎస్.ఎస్.) ప్రారంభం అయినప్పటి నుంచి – రానున్న ఒక సంవత్సరంలో తమ ఆదాయం పెరుగుతుందని ఆశిస్తున్న వారి శాతంలో ఇదే అత్యధికం.

**నైరుతితో చిగురించిన ఆశలు**

600 గ్రామాల్లో.. ప్రతి నమూనా గ్రామం నుంచి 10 కుటుంబాలను ఎంపిక చేసుకుని 6,000 మందితో నాబార్డ్ ఈ సర్వే నిర్వహించింది. ఈ ఏడాది మే నెలలో ఐదవ విడత సర్వే పూర్తయింది. సర్వే ఫలితాలను బట్టి గ్రామీణ ప్రాంతాలలో తమ ఆదాయంలో పెరుగుదలను ఆశించే వారి సంఖ్య పెరగటం మాత్రమే కాకుండా, తమ ఆదాయం క్షీణించవచ్చునని మునుపు అనుకున్న వారి సంఖ్య సర్వే మొదటి విడతలోని 7.3 నుంచి 6.7 శాతానికి తగ్గటం విశేషం. గ్రామీణ కుటుంబాలలో ఆదాయం వృద్ధి గురించి పెరుగుతున్న ఆశావాదం.. గత కొన్ని నెలలుగా గ్రామీణ రంగం పుంజుకుంటోందన్న సానుకూల ఆలోచనలకు అనుగుణంగా ఉంది. 2025లో 'సాధారణం కంటే ఎక్కువ'గా నైరుతి రుతుపవనాల ప్రభావం ఉంటుందన్న అంచనా గ్రామీణ రంగంలో సానుకూల మార్పునకు దోహదపడింది. ఆ సానుకూలత గ్రామీణ భారతదేశంలో వ్యవసాయ వృద్ధిని, కొనుగోలు శక్తిని పెంచుతుందన్న ఆశలు రేపింది.

**పెరగనున్న వాస్తవ వేతనాలు**

ఇటీవలి 'ఇండియా రేటింగ్స్' నివేదిక ప్రకారం కూడా అనుకూల రుతుపవనాల వ్యవసాయ వృద్ధి కారణంగా 2025%–%26 లో వాస్తవ వేతనాలు (ద్రవ్యోల్బణానికి అనుగుణంగా పెరిగినవి) స్థిరంగా 6.5 శాతం నుంచి 7 శాతం వరకు వృద్ధి చెందుతాయని అంచనా. ఏదైనా ప్రతికూల వాతావరణ పరిస్థితులు, సంఘటనలు, రుతుపవనాల పురోగతిలో అంతరాయం, వాణిజ్యం లేదా భౌగోళిక రాజకీయ సమస్యలు సంభవిస్తే మాత్రం వాస్తవ వేతన వృద్ధి రేటు తగ్గవచ్చని కూడా నివేదిక సూచించింది. కాగా, నాబార్డ్ నివేదిక ప్రకారం.. ఆదాయం పెరుగుదలపై మే నెలలో స్వల్పంగా గ్రామీణ కుటుంబాల ఆశలు చిగురించాయి. 53.8 శాతం మంది మెరుగైన ఆదాయాలు వస్తాయని భావిస్తున్నారు. 2025 మార్చిలో ఈ ఆశ 52.5 శాతంగా మాత్రమే ఉంది.

**ఉపాధి లభ్యతపై సానుకూలత**

వచ్చే త్రైమాసికంలో లభించనున్న ఉపాధి అవకాశాలపై అంచనాలు కూడా ఇదే తరహాలో ఉన్నాయి. ఈ ఏడాది మే నెలలో 53.5 శాతం కుటుంబాలు ఉపాధి పరిస్థితుల్లో మెరుగుదలను ఆశించగా, 2024 సెప్టెంబర్ తర్వాత ఇదే అత్యధిక ఆశావహ శాతం. కేవలం 8 శాతం మంది మాత్రమే తగ్గుదలను అంచనా వేశారు, ఫలితంగా నికర సానుకూలత 45.4కు చేరుకుందని నాబార్డ్ సర్వే వెల్లడించింది. 2025 జనవరిలో స్వల్పంగా తగ్గిన ఆశలు తిరిగి స్థిరంగా కోలుకున్నాయి. ఈ ఏడాది మే నెలలో కుటుంబ ఆదాయాలు స్వల్ప మెరుగుదలను చూపించాయి. సర్వేలో పాల్గొన్నవారిలో 37.4 శాతం మంది గత సంవత్సరంతో పోలిస్తే తమ ఆదాయంలో పెరుగుదల కనిపించినట్లు తెలిపారు. మార్చిలో ఇది 34.8 శాతంగా ఉంది. అయితే 21.4 శాతం మంది తమ ఆదాయం తగ్గిందని, 41.3 శాతం మంది 'ఏమో చెప్పలేం' అని సమాధానం ఇచ్చారు.

**పొదుపు ఆలోచన కొంత తగ్గింది!**

నాబార్డ్ సర్వే ప్రకారం గ్రామీణ ప్రాంతాలలో వినియోగ వ్యయాలు కూడా బలంగానే ఉన్నాయి. 79.1 శాతం కుటుంబాలు తమ ఖర్చు పెరిగినట్లు తెలిపాయి. ఇది మార్చి నెలతో పోలిస్తే (79.9 శాతం) స్వల్పంగా తగ్గినప్పటికీ , నికరంగా 74.6 వద్ద స్థిరంగా ఉంది. ఈ ధోరణి గ్రామీణ కుటుంబాలలోని నిరంతర విశ్వాసాన్ని ప్రతిబింబిస్తోంది. అయితే ఇందుకు భిన్నంగా, పొదుపు చేయాలన్న ఆలోచన తగ్గిపోయింది. కేవలం 18.8 శాతం కుటుంబాలు మాత్రమే తమ పొదుపు మొత్తాలు పెరిగినట్లు చెప్పగా, 28.7 శాతం కుటుంబాలు తగ్గాయని తెలిపాయి. ఫలితంగా 9.9 శాతం నికరమైన ప్రతికూలత కనిపించింది. మార్చి (%–%11.9) నుంచి ఇది స్వల్ప మెరుగుదలను సూచిస్తున్నప్పటికీ, సర్వేలో వరుసగా ఐదవ విడతలో సైతం పొదుపు

## 'ఏఐ-171' రద్దు!




**న్యూఢిల్లీ**

అహ్మదాబాద్‌లో జరిగిన ఎయిర్ ఇండియా... ఏఐ–171 విమాన ప్రమాదంలో 274 మంది ప్రాణాలు కోల్పోయారు. ఈ నేపథ్యంలో ఎయిర్ ఇండియా సంస్థ 'ఏఐ–171' నెంబరును రద్దు చేస్తున్నట్టు ప్రకటించింది. తమ ప్రయాణికుల మనోభావాలను, వారి సెంటిమెంటును దృష్టిలో పెట్టుకుని ఈ నిర్ణయం తీసుకున్నామని తెలిపింది. ఇక నుంచి అహ్మదాబాద్ నుంచి లండన్ వెళ్లే విమానం ఏఐ–159 నెంబరుతో అందుబాటులోకి వస్తుందని పేర్కొంది. దీనిపై ఎయిర్ ఇండియా వర్గాలు మీడియాతో మాట్లాడుతూ.. ఏదైనా దుర్ఘటన సంభవించినప్పుడు సాధారణంగా విమాన నెంబర్లను మారుస్తారని, ఇది అంతటా జరిగే ప్రక్రియేనని తెలిపాయి. అహ్మదాబాద్‌లో జరిగిన ఘోర విమాన ప్రమాదంలో మృతి చెందిన వారికి నివాళిగా ఏఐ–171ను ఏఐ–159గా మార్పు చేసినట్టు పేర్కొన్నాయి.

**ప్రాణాలు కాపాడిన 11ఎ సీటు**

2 విమాన ప్రమాదాల్లో మృత్యుంజయులిద్దరే

అహ్మదాబాద్ ఎయిరిండియా (బోయింగ్ డ్రీమ్‌లైనర్) విమాన ప్రమాదంలో మాదిరే 27 ఏళ్ల క్రితం జరిగిన మరో విమాన ప్రమాదంలో థాయ్ గాయకుడు రువాంగ్సాక్ లోయ్‌చుషాక్ ఒక్కరే సురక్షితంగా బతికి బయట పడ్డారు. అహ్మదాబాద్ నుంచి లండన్ బయలుదేరిన ఎయిరిండియా విమానంలో ప్రయాణిస్తున్న 242 మందిలో మృత్యుంజయుడైన భారత సంతతి బ్రిటన్ పౌరుడు రమేశ్ బిశ్వాస్.. తాను కూర్చున్న '11ఎ' సీటు పక్కనే ఎమర్జెన్సీ ఎగ్జిట్ ఉండటం వల్లే ప్రాణాలతో బయటపడ్డానని చెప్పారు.

1998 డిసెంబర్ 11న దక్షిణ థాయిలాండ్‌లో ల్యాండవుతూనే ప్రమాదానికి గురైన థాయి ఎయిర్‌వేస్ విమాన ప్రయాణికుల్లో రువాంగ్సాక్ కూడా '11ఏ' సీటులో కూర్చోవడం వల్లే ప్రాణాలతో బయటపడ్డారు. ఎయిరిండియా విషాదం తెలియగానే రువాంగ్సాక్.. తానూ గతంలో మృత్యుముఖం నుంచి బయటపడ్డ సంగతిని ఫేస్‌బుక్‌లో గుర్తు చేసుకున్నారు. థాయి విమాన ప్రమాదం తనకు పునర్జన్మనిచ్చిందని, దాని ప్రభావంతో దశాబ్దం పాటు విమాన ప్రయాణానికి దూరంగా ఉన్నట్లు తెలిపారు. ఎయిరిండియా విమాన ప్రమాద మృతులకు రువాంగ్సాక్ సంతాపం తెలిపారు. తాజాగా రమేశ్ బిశ్వాస్ ప్రాణాలతో బయటపడటంతో విమానాల్లో ఎమర్జెన్సీ ఎగ్జిట్ సీట్లపై ఆసక్తి పెరుగుతోంది.

## కిందకెళ్లిపోతోంది



**న్యూఢిల్లీ**

అహ్మదాబాద్‌లో కూలిన ఎయిరిండియా విమానానికి సంబంధించి దాని పైలట్ ఆడియో సందేశం ఒకటి బయటికొచ్చింది. కేవలం ఐదు సెకన్ల వ్యవధి ఉన్న ఆ మెసేజ్‌లో కెప్టెన్ సమిత్ సభ్రావల్ మాట్లాడుతూ 'మేడే.. మేడే.. మేడే.. నో పవర్.. నో థ్రస్ట్.. గోయింగ్ డౌన్(కిందకు వెళ్లి పోతోంది)' అని పేర్కొన్నారు. ఆ వెంటనే విమానం కూలిపోయింది.

కూలడానికి ముందు ట్రిప్‌లో సాఫీగా ప్రయాణం

ఎయిర్ ఇండియా డ్రీమ్‌లైనర్ విమానం గురువారం అహ్మదాబాద్‌లో కూలడానికి ముందు అందులో ఎలాంటి సమస్యలు కనిపించలేదని పౌరవిమానయాన శాఖ తెలిపింది. అంతకుముందే అది పారిస్ నుంచి ఢిల్లీకి, అక్కడి నుంచి అహ్మదాబాద్‌కు ప్రయాణించినట్టు పేర్కొంది. విమాన దుర్ఘటన తర్వాత తొలిసారి శనివారం మీడియా సమావేశం నిర్వహించిన పౌర విమానయాన శాఖ ఈ విషయాన్ని వెల్లడించింది. విమానం కూలిపోవడానికి ముందు పైలట్ 'మేడే' కాల్ చేశారని, వెంటనే అప్రమత్తమైన ఏటీసీ పైలట్‌ను సంప్రదించేందుకు ప్రయత్నించగా స్పందించ లేదని విమానయానశాఖ కార్యదర్శి సమీర్‌కుమార్ తెలిపారు. విమానం టేకాఫ్ అయిన నిమిషం తర్వాత రెండు కిలోమీటర్ల దూరంలోని మేఘని నగర్‌లో కూలిపోయినట్టు వివరించారు.

## వైద్య విద్యార్థుల కుటుంబాలకు పరిహారం చెల్లించాలి



**న్యూఢిల్లీ**

అహ్మదాబాద్‌లో జరిగిన విమాన ప్రమాదంలో మృతి చెందిన బి.జె.మెడికల్ కాలేజీ వైద్య విద్యార్థుల కుటుంబాలకు పరిహారం చెల్లించాలని కోరుతూ ఇద్దరు డాక్టర్లు సుప్రీంకోర్టును ఆశ్రయించారు. ఈ మేరకు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బి.ఆర్.గవాయ్‌కు లేఖ రాశారు. శిక్షణ పొందుతున్న ఆ వైద్యుల మృతి దేశానికి లోటని తెలిపారు. అందువల్ల తక్షణ పరిహారం కింద మృతుల కుటుంబాలకు రూ.50 లక్షల పరిహారం చెల్లించాలని కోరారు. దీర్ఘకాలిక పరిహారం కింద కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇప్పించాలని విజ్ఞప్తి చేశారు. పరిహారం చెల్లింపులో ఎలాంటి జాప్యం లేకుండా చూడాలని కోరారు. తుదిపరిహారాన్ని నిర్ణయించేందుకు నిపుణుల కమిటీని నియమించాలని విన్నవించారు

# సాహిత్యమూ, పాత్రికేయమూ కలిసిన జీవనయానం

తెలుగు సాహిత్య, పత్రికా రంగంలో నిండుగా రసదాయకంగా దశాబ్దాల పాటు విస్తరించిన పేరు ౹ నందూరి పార్థసారథి. వ్యంగ్యం, హాస్యం, విమర్శ, సంగీతం, చలనచిత్రం వంటి అనేక కళా విభాగాలపై లోతైన చింతనతో రచన చేసి పాఠకులకు కొత్త పోకడలను చూపించిన అరుదైన రచయిత. 1939, జూలై 31న కృష్ణాజిల్లా, బాపులపాడు మండలం, ఆరుగొలను గ్రామంలో జన్మించిన ఆయన, 2024 జూన్ 14న హైదరాబాదులో పరమపదించగా, తన రచనల ద్వారా చిరంజీవిగా నిలిచిపోయారు. విజయవాడలో ఇంటర్మీడియట్ చదివిన ఆయన, హైదరాబాద్‌లో బి.ఏ. పూర్తిచేసి, తిరుపతిలోని శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయంలో ఎం.ఏ. పూర్తి చేశారు. విద్యార్హత మాత్రమే కాదు, అభిరుచి, పాండిత్యం కలగలిసిన భావదృష్టితో 1959లో "ఆంధ్రప్రభ" పత్రికలో పాత్రికేయుడిగా ప్రస్థానం మొదలుపెట్టారు. తరువాత ఏకకాలంలో శార్వరి, విద్వాన్ విశ్వం, గొల్లపూడి మారుతీరావుల వంటి సాహిత్య వేత్తలతో కలిసి పనిచేశారు. ఆయన రచనా నైపుణ్యం, సామాజిక పరిపక్వత, వ్యవస్థలపై వాడిగా బాణాలు ఎక్కు పెట్ట గలిగిన ధైర్యం ఆయనను పత్రికా రంగంలో విశిష్టంగా నిలబెట్టాయి. పార్థసారథి రచనలు మొదటిగా 1957లో ప్రచురితమవ్వగా, తరువాత 'రాంబాబు డైరీ' (మూడు భాగాలు), 'పిబరే హ్యూమరసం', 'అయోమయ రాజ్యం', 'సాహిత్య హింసావలోకనం', 'ఖారా? నాఖ్యానము', 'జేజి మావయ్య పాటలు' వంటి హాస్య రచనలతో తెలుగు పాఠకులను నవ్విస్తూ ఆలోచింపజేసే శైలిని ఏర్పరచుకున్నారు. ఆయన రచనలు కేవలం వినోదం కోసం గాక, సంఘాన్ని ప్రశ్నించే, అలసిన మానవ సమాజాన్ని చైతన్యపరచే రీతిలో సాగతీత చేశాయి. ఆయన వ్యాసాలు, సమీక్షలు, సంగీతంపై రచనలు హిందుస్తానీ సంగీతం పై నిశిత అవగాహనను చాటాయి. "స్వరార్ణవం", "సంగీత కళా చరిత్ర", "శ్రీకృష్ణ కథామృతం" వంటి రచనలు సంగీతారాధకులను ఆకట్టుకున్నాయి. నాటక, శిల్ప, చిత్రకళలపై కూడా వ్యాసాలు రాశారు. 2000 అక్టోబరులో దీపావళి సందర్భంగా ఆయన ప్రారంభించిన 'రసమయి' మాసపత్రిక (95 సంచికలు) ఒక సాంస్కృతిక వేదికగా నిలిచి, నాటకీయ సమీక్షలు, కళా విశ్లేషణలు, సంప్రదాయ-నవీన విలయ రూపంగా పాఠకులకు వినూత్న అనుభవాన్ని అందించింది. సంపూర్ణంగా స్వంత ఖర్చుతో, సాహిత్యాన్ని సేవా ధర్మంగా భావించిన తపస్విగా ఆయన దీనిని నిర్వహించారు. తెలుగు విశ్వవిద్యాలయం 1992లో హాస్య రచనకు, 2002లో పాత్రికేయ సేవలకు ఆయనకు పురస్కారాలు అందించింది. 1993లో "హాస్య రచయిత"గా విశ్వవిద్యాలయ ప్రత్యేక గుర్తింపు పొందారు. అతని రచనా వైవిధ్యం, భాషలో సరళత, లోతైన విశ్లేషణ సామర్థ్యం, మరియు నిర్భయంగా భావాలు చెప్పగల ధైర్యం ఆయనను అసామాన్య రచయితగా నిలిపాయి. వ్యక్తిగతంగా ఆయన అతి సామాన్యుడిగా, మితభాషిగా, పరిపక్వ విశ్లేషణతో కూడిన అరుదైన వ్యక్తిగా పేరుగాంచారు. ఆయనతో పనిచేసిన యువ రచయితలు, పాత్రికేయులు ఆయన దగ్గర నుండి స్పష్టత, నిబద్ధత, శాస్త్రీయతను నేర్చుకున్నారు. ఆయన సోదరుడు నండూరి రామ్మోహనరావు కూడా ప్రముఖ పాత్రికేయుడు. ఆయన భార్య సువర్చలాదేవి, కుమారుడు మధుసారథి కూడా ఆయన వారసత్వాన్ని గౌరవించేవారే. నండూరి పార్థసారథి పేరు, రచనలు, విమర్శా ధృక్కోణం తెలుగుకు ఒక ఆత్మీయమైన ఖ్యాతిని తెచ్చాయి. ఆయన జీవితం ౹ రచనకు అంకితమైన జీవితం. ఆయన పదాలు ౹ నవ్విస్తూ, తోచిస్తూ, చదివించిన తర్వాత ఆలోచింపజేసే పదాలు. అలాంటి రచయితలను ఒక్కసారి చనిపోయారని చెప్పినా, నిజంగా వాళ్లు చదివే ప్రతి పాఠకుడి హృదయంలో నవ్యంగా పునర్జన్మిస్తుంటారు. తెలుగు పత్రికా, సాహిత్య రంగాలకు చేసిన ఆయన సేవలు ఎనలేనివి. నండూరి పార్థసారథి సాహిత్యమూ, ధృక్కోణమూ భవిష్యత్ తరాలకు మార్గదర్శకాలుగా నిలుస్తాయి. ఆయన జ్ఞాపకాలను, రచనలను మనం గౌరవంగా, స్ఫూర్తిగా భావించాలి.




# తాత్వికత, మానవతా సమ్మేళనాలు బుచ్చిబాబు రచనలు

తెలుగు సాహిత్యంలో 'బుచ్చిబాబు' అనే పేరు వినగానే, మనిషి అంతరంగాన్ని, మానసిక సంఘర్షణలను సూక్ష్మంగా విచిత్రంగా ఆవిష్కరించే రచయితగా ఒక ప్రత్యేక గుర్తింపు వెంటనే ఉట్టిపడుతుంది. బాహ్య ప్రపంచపు చిత్రణ కన్నా వ్యక్తి అంతర్మనస్సు, బాధలు, ఆత్మవేదన, ఆలోచనల ప్రవాహాన్ని తన రచనల్లో ఆవిష్కరించిన బుచ్చిబాబు, కాలానుగుణంగా మార్పులకు లోను కాని సాహిత్య సంపదను తెలుగు భాషకు అందించారు. ఆయన రచనలు తాత్వికతతో పాటు మానవతా భావనల సమ్మేళనంగా నిలుస్తాయి. బుచ్చిబాబు అసలు పేరు శివరాజు వెంకట సుబ్బారావు. ఆయన 1916 జూన్ 14న ఏలూరులో జన్మించారు. విద్యాభ్యాసం గుంటూరు, మద్రాస్, నాగపూర్‌లో సాగి, ఎం.ఏ. పూర్తి చేసి ఆంగ్లంలో పదునైన పరిజ్ఞానాన్ని పొందారు. కొంతకాలం ఉపాధ్యాయుడిగా పనిచేసిన ఆయన 1945 నుండి మరణించే వరకు ఆలిండియా రేడియోలో విధులు నిర్వహించారు. ఆంగ్లంలో 'సంతోష్ కుమార్' అనే కలం పేరు తోనూ, తెలుగులో 'బుచ్చిబాబు'గా రచనలు చేశారు. బుచ్చిబాబు రచనా ప్రస్థానం విద్యార్థి దశలోనే మొదలైంది. ఆంగ్లంలో 'జువెనిలియా', 'బ్రోకెన్ వయోలిన్' వంటి కవితలతో పాటు, తెలుగులో 'పశ్చాత్తాపం' కథతో ప్రారంభమైన ఆయన సాహిత్య యాత్ర అనేక రూపాల్లో వికసించింది. ఆయన రచనలపై సోమర్‌సెట్ మామ్, ఓ.హెన్రీ ప్రభావం స్పష్టంగా కనిపించినా, తనదైన శైలితో, స్వయంగా అభివృద్ధి చెందిన రచయితగా గుర్తింపు పొందారు. బుచ్చిబాబు సుమారు 82 కథలు, 40 పైగా వ్యాసాలు, నాటికలు, నాటకాలు, ఒకే ఒక నవల, వచన కావ్యం, సాహిత్య పరామర్శ గ్రంథం, స్వీయ చరిత్ర మొదటి భాగం, పీఠికలు, పరిచయాలతో తన రచనా సామర్థ్యాన్ని విస్తరించారు. బుచ్చిబాబు రచనలలో మైలురాయి అయిన రచన "చివరకు మిగిలేది" అనే నవల. ఇందులోని దయానిధి అనే పాత్ర మానవ సంబంధాల్లోని సంక్లిష్టతలను, మానసిక వ్యధలను ప్రతిబింబిస్తుంది. తల్లి పాత్రపై వచ్చిన నిందలు, కుటుంబ అనుబంధాల తూటాలు, వ్యక్తిత్వ విపరిణామం వంటి అంశాలను తాత్వికం గాను, భావోద్వేగపూరితం గానూ విశ్లేషించారు. ఈ నవల, వ్యక్తి అంతరంగ యాత్రగా సాగిపోతూ, మానసిక పరిశీలనకు ప్రతినిధిగా నిలుస్తుంది. 'అజ్ఞానం' వచన కావ్యంగా వెలువడిన బుచ్చిబాబు తాత్విక రచన. ఇందులో జ్ఞానం, అజ్ఞానం మధ్య పరస్పర సంబంధాన్ని ప్రశ్నిస్తూ, మానవ లోపాలను, ఆశయాలను రచయిత బహిర్గతం చేస్తాడు. బుచ్చిబాబు కథల సంపుటాలు 'మేడమెట్లు', 'బుచ్చిబాబు కథలు' మొదటి, రెండవ భాగాలు రూపంలో ప్రచురించ బడ్డాయి. 'నన్ను గురించి కథ వ్రాయవూ?', 'అరకులోయలో కూలిన శిఖరం', 'ముగింపు మీకు తెలుసు' వంటి కథల్లో ఆయన లోతైన మానవ అర్థవంతతను, మానసిక సంఘర్షణలను ఆకళింపు చేస్తారు. సాధారణ సంఘటనలనే అసాధారణమైన మనోభావాల చిత్రణగా మలచడంలో ఆయన నైపుణ్యం చూపారు. నాటక రచన లోనూ బుచ్చిబాబు ప్రత్యేక స్థానం సంపాదించారు. 'ఆద్యంతాలు మధ్య రాధ', 'ఉత్తమ ఇల్లాలు', 'ఒకే నిద్ర – ఎన్ని కలలు' వంటి నాటకాలు సామాజిక సంబంధాల్లోని సున్నితత్వాన్ని, భావోద్వేగాల సంఘర్షణను ప్రతిబింబించాయి. నాటికల రూపంలో వచ్చిన 'శిష్యరక్షిత', 'ఒమర్ ఖయ్యాం' వంటి రచనలు వచన ప్రాముఖ్యతను సూచిస్తాయి. 'షేక్స్పియర్ సాహిత్య పరామర్శ' వంటి గ్రంథం ద్వారా బుచ్చిబాబు సాహిత్య విమర్శకుడి గానూ గొప్ప చైతన్యాన్ని ప్రదర్శించారు. ఆయన ఆత్మ కథాత్మక రచన 'నా అంతరంగ కథనం'లో తన బాల్యానుభవాలను పంచుకోగా, 'నన్ను మార్చిన పుస్తకం' వంటి వ్యాసంలో వ్యక్తిత్వాన్ని ప్రభావితం చేసిన రచనల్ని గుర్తుచేశారు. బుచ్చిబాబు రచనా శైలి విశిష్టమైనది. పదజాలంలో ఆర్భాటం లేకుండా, అంతర్ముఖత కలిగిన భాషను ఉపయోగించడంతో పాటు, పాత్రల మానసిక స్థితిగతుల్ని ఆవిష్కరించడంలో అసాధారణ ప్రతిభ కనబరిచారు. బాహ్య సంఘటనలను కథాంశంగా తీసుకొని, వాటి వెనుక దాగి ఉన్న మానవ భావజాలాన్ని ఆయన వెలికి తీశారు. తాత్వికత, మానవ సంబంధాల విశ్లేషణ, వ్యక్తి మనోభావాల సూక్ష్మ చిత్రణలో ఆయన రచనలు అగ్రగామిగా నిలుస్తాయి. బుచ్చిబాబు రచనలు వ్యక్తిగత అనుభవాలనే గాక, సమాజాన్ని దాని ప్రక్కనుండి గమనించి ప్రతిబింబించే ప్రయత్నంగా కూడా నిలుస్తాయి. మానసిక సంఘర్షణకు మౌలిక గమనాన్ని ఇవ్వడం ద్వారా, ఆయన రచనలు ఆత్మన్వేషణకు మార్గదర్శిగా మారాయి. 1967 సెప్టెంబరు 20న బుచ్చిబాబు హృద్రోగంతో మరణించారు. కానీ ఆయన రచనలు, ఆలోచనలు, తాత్విక విశ్లేషణలు సమకాలీనతను అధిగమించి, శాశ్వత రూపంలో నిలిచి పోయాయి. ఒకే నవలతో తెలుగు నవలా సాహిత్యంలో అపూర్వ స్థానం పొందిన బుచ్చిబాబు, తక్కువ రచనలు చేసినా, నాణ్యతతో ఆ స్థాయిని చాటుకున్నారు. తెలుగు సాహిత్యంలో బుచ్చిబాబు ఒక మనో విశ్లేషకుడిగా, జీవితాన్ని లోతుగా పరికించే తాత్వికుడిగా, మానవతా భావనలకు ప్రతినిధిగా నిలిచారు. ఆయన రచనలు కాలానుగుణ మార్పులపై ప్రభావం చూపగలిగిన అర్థవంతమైన సాహిత్యంగా పాఠక హృదయాల్లో చిరస్థాయిగా నిలుస్తున్నాయి.



# ఇజ్రాయెల్ బాధ్యతారాహిత్యం

గాజాలో నరమేధం కొనసాగిస్తూనే పశ్చిమాసియాలో ఇజ్రాయెల్ మరో కుంపటి రాజేసింది. ఎలాంటి కవ్వింపూ లేకుండానే శుక్రవారం ఇరాన్‌పై దాడులకు దిగి రాజధాని తెహ్రాన్‌తో సహా అనేకచోట్ల బాంబుల వర్షం కురిపించింది. 200 యుద్ధ విమానాలు ఏకబిగిన సాగించిన ఈ దాడుల్లో ఇరాన్ సైన్యంలో కీలక పాత్ర పోషిస్తున్న సైనిక దళాల చీఫ్, ఇరాన్ రెవల్యూషనరీ గార్డ్స్ కమాండర్, ఇరాన్ ఎమర్జెన్సీ కమాండ్ చీఫ్‌ల ప్రాణాలు తీయటంతో పాటు అణు కార్యక్రమంలో చురుగ్గా ఉంటున్న ఆరుగురు శాస్త్రవేత్తలను హతమార్చింది. ఇరాన్ అణు స్థావరాలను కూడా లక్ష్యం చేసుకున్నట్టు సమాచారం. ఆ దేశంపై తమ యుద్ధం ఆగదని కూడా ఇజ్రాయెల్ ప్రకటించింది. ప్రతీకారంగా ఇరాన్ వంద డ్రోన్‌లతో సాగించిన దాడి పెద్దగా ఫలించిన వైనం కనబడట్లేదు. అమెరికా అధ్యక్ష ఎన్నికలప్పుడూ, అధికారం స్వీకరించాకా ట్రంప్ ఇరాన్‌తో అణు ఒప్పందం గురించి పదేపదే ప్రకటనలు చేశారు. కానీ ఇజ్రాయెల్ దుందుడుకు చర్య చూస్తుంటే ఆ ప్రకటనల్లోని నిజా యతీ ప్రశ్నార్థకమైంది. ఎందుకంటే అమెరికా లోపాయకారీ అనుమతి లేకుండా ఆ దేశం ఇలాంటి దాడులకు తెగించే అవకాశం లేదు. తాజా దాడుల్ని ఖండించకపోగా ఒప్పందం కోసం వస్తున్న అవకాశాలను ఇరాన్ కాలదన్నుకుంటున్నదని, ఇదే కొనసాగితే పరిస్థితి విషమం కావొచ్చని శుక్ర వారం ఆ దేశాన్ని ట్రంప్ హెచ్చరించిన తీరు దిగ్భ్రాంతి కలిగిస్తుంది. నిజాయతీ ఉంటే అణు ఒప్పందంపై చర్చలు కొనసాగుతుండగా ఈ దాడులేమిటని ఇజ్రాయెల్‌ను నిలదీసి ఉండాలి. చర్చలే అణు ఒప్పందానికి సంబంధించినవైనప్పుడు ఇరాన్ అణు శాస్త్రవేత్తల్ని హత్య చేయటం నేరపూరితమని చెప్పివుండాలి. ఆ పని చేయకపోగా ఇజ్రాయెల్ దాడుల్లో తమ ప్రమేయం లేదని, కనుక పశ్చిమాసియాలోని అమెరికన్ స్థావరాలపై ప్రతీకార దాడులకు దిగొద్దని ఇరాన్‌ను హెచ్చరించింది. ఇరాన్‌తో అణు ఒప్పందం గురించి తన దూతల ద్వారా చర్చలు మొదలెట్టాక వాటిని భగ్నం చేసే చర్యకు పాల్పడవద్దని ఆ మధ్య ఇజ్రాయెల్‌కు ట్రంప్ సూచించారు. అయితే అమెరికా విధిస్తున్న షరతులు తమకు సమ్మతం కాదని మూడు రోజుల క్రితం ఇరాన్ ప్రకటించాక పరిస్థితి మారింది. వాస్తవానికి వచ్చే ఆదివారం అమెరికా–ఇరాన్‌ల మధ్య మరో దఫా చర్చలు జరగాల్సి ఉంది. తాజా దాడుల తర్వాత వాటిని నిలిపివేస్తున్నట్టు ఇరాన్ ప్రకటించింది. అణుబాంబు వైపుగా అడుగులేస్తున్నదని ఇరాన్‌పై ఆరోపణలు చేసేవారు ఏ కవ్వింపూ లేకుండానే ఇజ్రాయెల్ దాడులు చేయటాన్ని ఏ రకంగా సమర్థిస్తారు? ఈ దాడులకు 24 గంటల ముందు పశ్చిమాసియా దేశాల్లోని తమ సైనికాధికారుల కుటుంబాలు వెనక్కి వచ్చేయాలంటూ పిలుపునివ్వటం, ఇరాక్ నుంచి దౌత్య వేత్తల్ని కూడా వెనుదిరగమని అమెరికా చెప్పటం గమనార్హం. వాస్తవానికి గత కొన్ని నెలలుగా ఇజ్రాయెల్‌కు విమానాలూ, క్షిపణులూ, ఇతర ఆయుధాలు పంపిస్తూ తాజా దాడులకు అమెరికాయే పూర్వరంగాన్ని సిద్ధం చేసిందా అనే అనుమానం కలుగుతోంది. అసలే ప్రపంచం పలు సంక్షోభాలతో కొట్టుమిట్టాడుతోంది. కరోనా మహమ్మారి కాటేయటంతో ప్రపంచ ఆర్థిక వ్యవస్థలన్నీ తీవ్రంగా దెబ్బతిని ఉన్నాయి. అయిదేళ్లు కావస్తున్నా ఏ దేశమూ పూర్తిగా కోలుకున్న దాఖలా కనబడటం లేదు. అంతక్రితమే 1991లో కువైట్‌పై ఇరాక్ సాగించిన యుద్ధం మొదలుకొని ఇరాన్, సౌదీ అరేబియాల మధ్య టర్కీ, సిరియాల మధ్య తీవ్ర ఘర్షణలు సాగాయి. ఉగ్రవాదాన్ని అంతమొందించే పేరిట ఇరాక్‌పై అమెరికా, పాశ్చాత్య దేశాలు కొనసాగించిన యుద్ధం, లిబియాలో కల్లోలం సృష్టించి గడాఫీని అంతం చేయటం వంటి పరిణామాల నుంచి పశ్చిమాసియా ఇంకా కోలుకోలేదు. అక్కడ చాలా దేశాల్లో సాయుధ ముఠాలు పరస్పరం తలపడు తున్నాయి. ఇజ్రాయెల్–పాలస్తీనా వైరం సరేసరి. ఉక్రెయిన్‌తో యుద్ధానికి దిగిన రష్యా బయట కొచ్చే మార్గం తెలియక కొట్టుమిట్టాడుతోంది. దాన్నుంచి సాయం అందే దారులు మూసుకు పోవటంతో సిరియా అధ్యక్షుడు బషర్ అల్ అసద్ మిలిటెంట్ల దాడుల తర్వాత దేశం విడిచి పరార య్యారు. ఇప్పుడక్కడ అమెరికా మద్దతుతో ఒకప్పటి అంతర్జాతీయ ఉగ్రవాది మహమ్మద్ అల్%–% షారా దేశాధ్యక్షుడయ్యాడు. సరిగ్గా నెలరోజుల క్రితం గల్ఫ్ సహకార మండలి (జీసీసీ) సదస్సుకెళ్లిన ట్రంప్ ఆయనపై పొగడ్తల వర్షం కురిపించారు. ఇలా పశ్చిమాసియా రకరకాల క్లేశాలతో ఇప్పటికీ నెత్తురోడుతూ ఉండగా దాన్ని మరింత ఊబిలోకి నెట్టేలా తాజా పరిణామాలున్నాయి. ఇరాన్‌పై దాడి జరిగితే తాము మౌనంగా ఉండ బోమని ఆ మధ్య రష్యా అధ్యక్షుడు పుతిన్ హెచ్చరించారు. అదే జరిగితే ఇజ్రాయెల్ తరఫున అమెరికా నేరుగా రంగంలోకి దిగుతుంది. సారాంశంలో ఇజ్రాయెల్ దుందుడుకు చేష్టలు, అమెరికా గుడ్లప్పగించి చూడటం ఒక్క పశ్చిమాసియాను మాత్రమే కాదు... ప్రపంచాన్నే యుద్ధం అంచుల్లోకి నెడుతున్నాయి. తాను అధికారంలోకొచ్చాక ఇరాన్‌తో 46 ఏళ్లుగా కొనసాగుతున్న వైరానికి స్వస్తి పలుకుతానని, ప్రపంచంలో ఏ మూలనా అమెరికా సైన్యం ఉండాల్సిన అవసరం లేకుండా చేస్తానని అధ్యక్ష ఎన్నికల ప్రచారంలో చెప్పిన మాటలు ట్రంప్ మరిచారా? ఈ యుద్ధం కొనసాగితే తక్షణం హోర్ముజ్ జలసంధి మూతబడి ప్రపంచ దేశాలకు పోయే 25 శాతం ముడిచమురు, సహజ వాయు రవాణా నిలిచిపోతుంది. పర్యవసానంగా అంతంతమాత్రంగా ఉన్న ఆర్థిక వ్యవస్థలుమరింత కుంగుతాయి. ఇక అమెరికా, రష్యా, చైనాలు నేరుగా దిగితే జరిగే పరిణామాలు ఊహకందని ఉత్పాతాన్ని సృష్టిస్తాయి. అగ్రరాజ్యాలు... ముఖ్యంగా అమెరికా తమ మూర?త్వాన్ని విడనాడి ఇజ్రాయెల్‌ను దారికి తేవాలి. లేనట్టయితే భవిష్యత్తరాలు క్షమించవు.

# నారాయణ ప్రైవేటు విద్యాసంస్థల గుర్తింపు రద్దు చేయాలి





**విద్యా వ్యాపారాన్ని అరికట్టాలి**

**విద్య హక్కు చట్టాన్ని అమలు చేయాలి**

**బిబిఎస్ఎఫ్ఐ చౌటుప్పల్ మండల అధ్యక్ష కార్యదర్శిలు దాసరి ప్రకాష్ తీగుళ్ల శ్రీనివాస్**

**చౌటుప్పల్, సూర్య ప్రతినిధి:** ఎలాంటి అనుమతులు లేకుండా నారాయణ ప్రైవేట్ విద్యాసంస్థల్లో విద్యా వ్యాపారాన్ని చేస్తున్న విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలని విద్యా హక్కు చట్టాన్ని ప్రకటిబందీగా అమలు చేయాలని ఎస్ఎఫ్ఐ చౌటుప్పల్ మండల అధ్యక్ష కార్యదర్శులు దాసరి ప్రకాష్ తీగుళ్ల శ్రీనివాస్ అన్నారు... శనివారం రోజున చౌటుప్పల్ మండలంలోనినారాయణ ప్రవేట్ విద్యాసంస్థల్లో ఎలాంటి అనుమతులు లేకుండా స్కూల్లో బుక్స్ యూనిఫామ్స్ అమ్ముతున్నారని, సెలవు రోజుల్లో స్కూలు నడుపుతున్నారని తెలుసుకొని స్కూల్లో ముందు ధర్నా చేయగా పోలీస్ అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ తరలించడం జరిగింది ఈ సందర్భంగా దాసరి ప్రకాష్, తీగుల శ్రీనివాస్ మాట్లాడుతూ.... ఎలాంటి అనుమతులు లేకుండా పర్మిషన్ లేకుండా అడ్మిషన్ల పేరుతో తల్లిదండ్రులను మోసం చేసి వేలాది రూపాలు వసూలు చేస్తున్నారని, అనుమతులు లేకుండా నారాయణ స్కూల్లో నడుపుతున్నారని, విద్యా వ్యాపారాన్ని కొనసాగుతున్నారని, సెలవు రోజుల్లో పాఠశాలను నడుపుతున్నారని, విద్య అనేది సరుకుగా మారిందని విద్యను విద్య లాగే కాకుండా సరుకుగా మార్చుకొని వేలాదిరూపాలు వసూలు చేస్తూ తల్లిదండ్రులను మోసం చేసి దోచుకుం టున్నారని ఇలాంటి విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలని విద్యాశాఖ అధికారులు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని ప్రవేటు విద్యాసంస్థలకు కొమ్ముకాస్తూ అనుమతి లేకుండా ప్రవేటు పాఠశాల నడుస్తున్న గాని విద్యాశాఖ అధికారులు చూసి చూడనట్టుగా వ్యవహరిస్తున్నారు తక్షణమే అధికారులు అనుమతి లేకుండా ప్రైవేట్ పాఠశాలలను గుర్తింపు రద్దు చేయాలని,విద్యా హక్కు చట్టాన్ని ప్రకటిబందీగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. మండల ఉపాధ్యక్షులు ఇరిగి వరుణ్ తేజ మండల నాయకులు నూనె రాము ,బక్క నందు ,రాకేష్,బన్నీ, జయంత్ ,సిద్దు ,ప్రశాంత్,శివ ,కిషోర్, తదితరులు పాల్గొన్నారు

## నూతన కమిటీకి మద్దతుగా ముద్దగౌని దంపతులు

**శాలువాతో సత్కారం, శుభాకాంక్షలు**





**వనస్థలిపురం, ప్రభాత సూర్య :** బి.ఎన్.రెడ్డి నగర్ డివిజన్‌లోని సచివాలయ నగర్ కాలనీ సంక్షేమ సంఘం నూతనంగా ఎన్నికైన కమిటీ ప్రతినిధులు ఈరోజు ఉదయం పిసిసి మాజీ కార్యదర్శి, ఎల్బీనగర్ నియోజకవర్గ కాంగ్రెస్ సీనియర్ నాయకులు ముద్దగౌని రామ్మోహన్ గౌడ్ గారిని మర్యాద పూర్వకంగా కలిశారు. డివిజన్ మాజీ కార్పొరేటర్ ముద్దగౌని లక్ష్మీప్రసన్న రామ్మోహన్ గౌడ్ గారిని కూడా వారి నివాసంలో కలిసిన సందర్భంగా, వారు నూతన సంఘ ప్రతినిధులకు శాలువాతో సత్కారం చేసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా కాలనీ అభివృద్ధికి కొత్త కమిటీ కృషి చేయాలని, ప్రజలలో విశ్వాసాన్ని పెంచేలా పనిచేయాలని సూచించారు. సంఘం అధ్యక్షుడు పింగళి సాంబశివరావు, కార్యదర్శి జి బాల్ రెడ్డి, ఉపాధ్యక్షులు జి గోపాల్ రెడ్డి, యస్ ఆంజనేయులు, కోశాధికారి ఆలేటి రవికుమార్, కార్యదర్శి పతంగే శ్రీధర్ కుమార్, కార్యవర్గ సభ్యులు యాదగిరి, టి రవి కుమార్, నరసింహ రెడ్డి, చందు, జనార్దన్ రావు, ఫణి రాజ్, సుధీర్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# నాన్నకు ప్రేమతో ఫాదర్స్ డే ప్రత్యేకం

**నాన్న ఎందుకో వెనకబడ్డాడు**

**నాన్నంటే నమ్మకం.నాన్నంటే భరోసా.నాన్నంటే దైర్యం.నాన్నంటే బాధ్యత**

**అంతటి గొప్పతనమున్న నాన్న గురించి మనం మాట్లాడుకునే మాటలు మాత్రం చాలా తక్కువ**

**తల్లి ప్రేమను అందరూ గొప్పగా కొనియాడతారు. కానీ నాన్న ప్రేమ గురించి చెప్పడానికి, ఆయనతో అనుబంధాన్ని వ్యక్తపరచడానికి ఎందుకో తడబడతారు అది భయమో , ప్రేమో తెలియని స్థితి**




**అనంతపూర్, సూర్య ప్రతినిధి:** నాన్న ప్రేమ మాటల్లో కాదు, మౌనంలో వ్యక్తమవుతుంది. నవమాసాలు మోసి కన్న తల్లి రుణం తీర్చుకోలేనిది ,అలాగే జీవితాంతం మన కోసం తన కలల్ని త్యజించి, మన కలల కోసం పోరాడే నాన్న కూడా అంతే గొప్పవాడు అందుకే ప్రతి సంవత్సరం జూన్ మూడవ ఆదివారం ఒక స్నేహితుడిగా , మార్గదర్శకుడిగా, లిమన జీవితంలో నిలిచే అద్భుత వ్యక్తికి గుర్తుగా
ఫాదర్స్ డే ని జరుపుకుంటాం
అమ్మ నిన్ను ఈ లోకానికి పరిచయం చేస్తుంది
నాన్న ఈ లోకాన్ని నీకు పరిచయం చేస్తాడు
నాన్న ప్రేమ – మౌనానికి మరో పేరు
తల్లి ప్రేమను గుండెతో చూస్తాం
కానీ నాన్న ప్రేమను మనసుతో అనుభవిస్తాం
నాన్న కోపంలో చులకన కాదు
బాధ్యత ఉంటుంది. ఆయన మౌనంలో నిర్లక్ష్యం కాదు
అపారమైన ప్రేమ దాగి ఉంటుంది.
తన కలల్ని పక్కనపెట్టి మన కలల కోసం నిత్యం శ్రమించేవాడు నాన్న అనారోగ్యంతో ఉన్నా పని చేయడం ఆపడు. బాధలో ఉన్నా బాధ్యతను మరువడు. పనికిసెలవు లేదు, ప్రేమకు అంతు లేదు పిల్లల భవిష్యత్తు కోసం రోజూ పోరాడుతూనే ఉంటాడు. పిల్లల ఎదుగుదలే అతని గమ్యం. వారే అతని ఆశలు, వారే అతని ఆయుష్షు. ˊన విజయాలకన్నా పిల్లల విజయాలకే ఎక్కువ ఆనందించేవాడు నాన్న. నీ విజయాల వెనుక నిలిచే నిశ్శబ్ద శక్తి పేరు లేని వెలుగు, మాటలేని మౌనం గుర్తింపు లేకపోయినా,
పురస్కారాలు రాకపోయినా నీ జీవితాన్ని నిర్మించిన శిల్పి ఆయనే.
వేరులా కనిపించకుండా, చెట్టు నిలబడేలా చేసే శక్తిలా వుంటాడు నాన్న నాన్న వున్నప్పుడు విలువ తెలియదు, కానీ లేకపోవడం మాత్రం తట్టుకోలేము.
నాన్న వెనకపడలేదు – మనమే ముందుకెళ్లి ఆయనను వెనకబడేలా చేసాం. ఆయన తన త్యాగాల గురించి చెప్పడు. తన ప్రేమను బయటకు చూపడు. కానీ ప్రతిరోజూ మన కలల కోసం కష్టపడతాడు.

**నిజమైన హీరో – నాన్న.**

ఆయన మాటల్లో ప్రేమ ఉంటుంది, ఆయన కోపంలో బాధ్యత ఉంటుంది, ఆయన మౌనంలో త్యాగం ఉంటుంది, ఆయన ప్రతి ఆలోచనలో మన భవిష్యత్తు ఉంటుంది.
తల్లిదండ్రుల ప్రేమ – మానవతకు ప్రతిబింబం
తల్లిదండ్రులు చిన్నతనం నుంచి పిల్లలను అల్లారు ముద్దుగా పెంచి, వారి కోసం అన్నిరకాల త్యాగాలు చేస్తారు. వారు కలలు కనేది తమ కోసం కాదు పిల్లల భవిష్యత్తు కోసం.



తమ జీవితాన్ని అర్పించిన తల్లిదండ్రులకు, మనం జీవితాంతం ప్రేమతో, గౌరవంతో తోడుగా ఉండటం బాధ్యత మాత్రమే కాదు అది వారి ఋణం తీర్చుకోవడం కూడా వారిని నిర్లక్ష్యం చేయడం కేవలం నైతిక లోపం మాత్రమే కాదు అది మనిషితనానికే మాయని మచ్చ. నాన్నంటే గుర్తుచేసుకునే జ్ఞాపకం కాదు ఎల్లప్పుడూ గుర్తుండే గమ్యం, ఆ గమ్యాన్ని చేర్చే మార్గం

హ్యాపీ ఫాదర్స్ డే

జి. అజయ్ కుమార్

## ఓపెన్ స్కూల్ పదవ తరగతి ఇంటర్ అడ్మిషన్లు ప్రారంభం



**మద్దూర్ జూన్ 14 :** మద్దూరు పట్టణ కేంద్రంలోని ఓపెన్ స్కూల్ స్కూల్ నందు అడ్మిషన్లు పొందవచ్చునని కోఆర్డినేటర్ టీ దాసు ఒక ప్రకటనలో తెలిపారు. పదో తరగతి చదవకుండానే అర్ధాంతరంగా చదువు ఆపేసిన విద్యార్థులు.. ఇంటర్ చదవడం విలుకాక, చదువు ఆపేసిన వారు, గ్రామాల్లో పదవ తరగతి పూర్తి చేయని వారు, చదవడం రాయడం వచ్చినవారు, అనివార్య కారణాల వల్ల చదువు మధ్యలో ఆపేసిన వారు ఆర్థిక ఇబ్బందులలో చదువు ఆపేసిన వారు చదవాలని ఆశ ఉన్న ప్రతి ఒక్కరికి ఓపెన్ స్కూల్ ద్వారా పదవ తరగతి మరియు ఇంటర్మీడియట్ చదువుకొనే అవకాశం ఉంది చాలా సంవత్సరాలు చదువు కు దూరమైన వారు కూడా చదవాలని ఆసక్తి ఉంటే ఓపెన్ స్కూల్లో అడ్మిషన్ పొంది పరీక్షలు రాసి చదువుకోవడానికి అవకాశం ఉంది.చదువుకుంది ఉద్యోగాలు పొందే అవకాశం కూడా ఉంది మద్దూర్ ఓపెన్ స్కూల్ సెంటర్లో పరీక్షలు రాసి పాసై చాలామంది ప్రభుత్వ ఉద్యోగాలు కూడా చేస్తున్నారు ఇంటర్ అయిపోయి పది సంవత్సరాలైనా మళ్ళీ రాసుకోవచ్చు ఏజ్ లిమిట్ ఏమీ లేదు కనుక ఓపెన్ స్కూల్ మద్దూర్ నందు అడ్మిషన్ తీసుకోగలరని తెలియజేశారు.

## ప్రమాదకరంగా ప్రైవేట్ పాఠశాల బస్సులు

**చిన్నపిల్లలకు పొంచి ఉన్న పెనుముప్పు మొద్దు నిద్రలో అధికార యంత్రం గం**



**సూర్య ప్రతినిధి మర్రిగూడ** మర్రిగూడ మండలంలో తల్లిదండ్రులు తమ పిల్లలను చిన్నప్పటినుంచి ఉన్నత అభ్యాసం అందించాలని పాఠశాలలో వెతికి పనిలో ఉంటారు వారి ఆకర్షించు ప్రైవేట్ పాఠశాలలు యాజమాన్యం గ్రామాలకు వెళ్తున్న పరిస్థితి కనిపిస్తుంది ప్రభుత్వ పాఠశాలలో ప్రతిభావంతులైన ఉపాధ్యాయులు ఉన్నప్పటికీ కొంతమంది ప్రైవేట్ పాఠశాల విద్యాభ్యాసం బాగుంటుంది అని ప్రచారం చేసుకుంటాం అందులో భాగంగా ప్రవేటు పాఠశాలల స్కూల్ బస్సులు అధ్వానంగా ఉండగా స్కూల్ బస్సు ఫిట్నెస్ మరియు బస్సుల క్వాలిటీ కలిగి ఉన్నాయి నడపాలని తల్లిదండ్రులు తెలియజేశారు ఇప్పటికైనా ప్రభుత్వ పాఠశాల బస్సుల పైన ప్రభుత్వం స్పందించి సరైన ఫిట్నెస్ మరియు కండిషన్ పరిశీలించాలని ప్రజలు కోరుకుంటున్నారు

# ప్రపంచ రక్తదాన దినోత్సవం సందర్భంగా రక్తదాన శిబిరం విజయవంతంగా నిర్వహణ

**–జోయ్ అలుక్కాస్ ఖమ్మం బ్రాంచ్ ఆధ్వర్యంలో రక్తదానం**




**ఖమ్మం( సూర్య ప్రతినిధి)** ఖమ్మం జిల్లాలో జోయా అలుక్కాస్ ఖమ్మం బ్రాంచ్ ఆధ్వర్యంలో ప్రపంచ రక్తదాన దినోత్సవాన్ని పురస్కరించుకుని రక్తదాన శిబిరాన్ని విజయవంతంగా నిర్వహించారు. ఉదయం 11:00 గంటలకు ప్రారంభమైన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి కలావతిబాయి హాజరై శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రక్తదానం ఒక పుణ్య కార్యం. ఒక్కొక్కరికి ఇచ్చే రక్తం జీవితం ప్రసాదించే వరం వంటిది. రక్తదానం చేయడం ద్వారా ప్రమాదాలు శస్త్రచికిత్సలు ప్రసవ సమయంలో అనారోగ్య పరిస్థితుల్లో ఉన్న రోగులకు ప్రాణదాతలుగా మారవచ్చు. ప్రపంచ ఆరోగ్య సంస్థ సూచనల ప్రకారం ప్రతి ఆరోగ్యవంతుడు నియమితంగా రక్తదానం చేయడం ద్వారా సమాజానికి విశేష సేవ చేయగలుగుతారు. రక్తదానం వల్ల రక్తంలోని కొత్త కణాలు ఉత్పత్తి కావడంతో ఆరోగ్యానికి కూడా మేలు జరుగుతుంది.ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రముఖులు డీసీహెచ్ఎస్ డాక్టర్ రాజశేఖర్ మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ ఎల్. కిరణ్ కుమార్ ప్రాజెక్ట్ ఆఫీసర్ డాక్టర్ రామరావు వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ సృజనా డాక్టర్ శర్మిల సిబ్బంది రామకృష్ణ ఎండి మహ్మూద్ అలీ జాయ్ అలుక్కాస్ ఖమ్మం బ్రాంచ్ మేనేజర్ అనుప్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అనేక మంది స్వచ్ఛంద రక్తదాతలు ముందుకు వచ్చి తమ మానవతా బాధ్యతను చాటుకున్నారు.జోయ్ అలుక్కాస్ ఖమ్మం బ్రాంచ్ ఈ కార్యక్రమాన్ని సమర్థంగా నిర్వహించి రక్తదాన అవగాహనను సమాజంలో విస్తృతంగా పెంచడానికి తోడ్పడినందుకు అభినందనలు అందుకున్నారు.

## మర్రిగూడ మండలంలో శివన్నగూడ గ్రామంలో ఏఎస్పీ మౌనిక మేడం వివాదాస్పదమైన ఇంటి విచారణ నిర్వహించారు



**మర్రిగూడ సూర్య ప్రతినిధి** మర్రిగూడ మండలంలో శివన్నగూడ గ్రామంలో బేర రాములు 13 సంవత్సరాల క్రితం కొనుగోలు చేశారు అప్పటినుంచి అక్కడే నివాసం ఉంటున్నట్లు గ్రామస్తులు వివరించారు బేర రాములు పై మర్రిగూడ పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేశారు ఏ ఎస్ పి గారు పరిశీలించి గ్రామంలో విచారించి అతనిపై కేసు నమోదును తొలగిస్తున్నట్లు ఇకపై ఇంటి విషయంలో పోలీసులు జోక్యం చేసుకోరని తెలిపారు

## పాదయాత్రకు స్వాగతం పలికిన బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు

సట్టు తిరుమలేష్



**రాజపేట, సూర్య ప్రతినిధి :** జనగాం ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి త్వరగా కోలుకోవాలని చేర్యాల నుండి యాదగిరిగుట్ట వరకు పాదయాత్ర చేస్తున్న చేర్యాల మండల నాయకుడు భూమిగారి రాజేందర్ కు రాజపేటలో ఘన స్వాగతం పలకడం జరిగింది.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు తిరుమలేష్, పిఎసిఎస్సి వైస్ చైర్మన్ కాకల ఉపేందర్, జలసాధన సమితి మండల కోఆర్డినేటర్ ఎర్రగోకుల జశ్వంత్,మండల యువజన విభాగం ప్రధాన కార్యదర్శి గజ్జల రాజు, ఎర్ర గోకులచంద్రయ్య, కుమ్మరి పుల్లయ్య,కాకల కమలాకర్, లింగాల సీతారాములు తదితరులు పాల్గొన్నారు

## జల దోపిడికి బిజెపి పూర్తి మద్దతు: హరీష్ రావు

**హైదరాబాద్ :** ఆంధ్రప్రదేశ్ జల దోపిడికి పాల్పడుతోందని మాజీ మంత్రి, సిద్ధిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు అన్నారు. బనకచర్ల ప్రాజెక్టు ద్వారా ఎపి నీటిని తరలించేందుకు ప్రయత్నిస్తుంటే.. కాంగ్రెస్ ప్రభుత్వం, తెలంగాణ బిజెపి నేతలు ఏం చేస్తున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం తెలంగాణ భవన్ లో బనకచర్ల ప్రాజెక్టుపై హరీష్ రావు పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్, బిజెపి పార్టీలు తెలంగాణకు తీవ్ర అన్యాయం చేస్తున్నాయని ధ్వజమెత్తారు. ఎపి జల దోపిడికి బిజెపికి పూర్తి మద్దతు తెలుపుతుందన్నారు. న్యాయబద్ధంగా రెండు రాష్ట్రాలకు కేంద్రం నీళ్లు పంచాలని.. కానీ ఎపికి బిజెపి మద్దతు తెలుపుతుందని చెప్పారు.పునర్విభజన చట్టంలోని నిబంధనలను ఏపీ ప్రభుత్వం తుంగలో తొక్కుతుంటే నియంత్రించాల్సిన కేంద్రం.. నిధులిస్తూ తెలంగాణకు ద్రోహం చేస్తుందని హరీష్ రావు మండిపడ్డారు. రాష్ట్రం నుండి ఉన్న ఇద్దరు కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డికి, బండి సంజయ్.. ప్రధాన మంత్రితో మాట్లాడి ఎపి నిర్మిస్తున్న అక్రమ ప్రాజెక్టును అడ్డుకోవాలని బిఆర్ఎస్ డిమాండ్ చేస్తుందని అన్నారు. ఎపి జల దోపిడిపై కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే అఖిల పక్ష సమావేశం నిర్వహించాలన్నారు. అసెంబ్లీలో ప్రత్యేక సమావేశం నిర్వహించి బనకచర్లను వ్యతిరేకిస్తూ ఏకగ్రీవ తీర్మానం చేసి కేంద్రానికి పంపాలని.. లేకపోతే, బిఆర్ఎస్ ప్రజా పోరాటానికి, న్యాయ పోరాటానికి శ్రీకారం చుడుతుందని హరీష్ రావు అన్నారు.

## ఈ ఏడాదిలో రక్తహీనత తగ్గించాలన్నదే లక్ష్యం

## రక్తహీనతపై రాష్ట్రస్థాయి శిక్షణ

**హైదరాబాద్ :** రాష్ట్రంలో ఈ ఏడాది రక్తహీనతను(ఎనీమియా) తగ్గించాలన్న లక్ష్యంతో సంబంధిత శాఖల అధికారులతో కేంద్రప్రభుత్వ మార్గదర్శకాలపై రాష్ట్ర స్థాయి శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించామని ఎనీమియా ముక్త్ భారత్ రాష్ట్ర నోడలాఫీసర్ డాక్టర్ ఎల్‌బియస్‌హెచ్ దేవి అన్నారు. ఎనీమియా ముక్త్ భారత్ కార్యక్రమంలో భాగంగా మంగళగిరిలోని హాయ్ ల్యాండ్లో రాష్ట్ర వైద్యారోగ్య శాఖ శుక్రవారం నాడు నిర్వహించిన శిక్షకులకు శిక్షణా కార్యక్రమం(ఎనీ)లో ఆమె మాట్టాడారు. రాష్ట్రంలోని అన్ని జిల్లాల నుండి వైద్యారోగ్య, మహిళా శిశు సంక్షేమం, విద్యాశాఖలకు చెందిన అధికారులు, జిల్లా ఇమ్మునైజేషన్ అధికారులు, డిపిహెచ్ ఎన్వోలు, ఆర్బీయస్కే పీఓలు దాదాపు 150 మంది హాజరయ్యారు. వీరినుద్దేశించి ఆమె మాట్లాడుతూ సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి ఎనీమియా నివారణకు కృషి చేయాలన్నారు. రాష్ట్ర స్థాయిలో శిక్షణ తీసుకున్న వారు వారివారి జిల్లాల్లో కింది స్థాయి వారికి శిక్షణ ఇవ్వాలన్నారు. రాష్ట్ర స్థాయిలో శిక్షణ పొందిన వారు నేర్చుకున్న విషయాలన్నీ కింది స్థాయి వారికి వివరంగా చెప్పి అవగాహన కలిగించాలన్నారు. ఎనీమియా గుర్తించడానికి క్షేత్రస్థాయిలో స్క్రీనింగ్‌ను పూర్తి చేసి సత్వరం చికిత్స అందించేందుకు వైద్య ఆరోగ్య శాఖకు సహకరించాలని ఆమె కోరారు. రక్త హీనత ఉన్న 5-9 ఏళ్ల మధ్య వయసున్న వారు రోజూ ఒక మాత్ర చొప్పున రెండు నెలలపాటు, అలాగే కౌమార దశలో (10-19 ఏళ్ల మధ్య వయసున్న వారు) వారు రోజుకొక మాత్ర చొప్పున మూడు నెలల పాటు కచ్చితంగా వాడాలన్నారు. రక్తహీనత లేని 5-9 మరియు, 10-19 వయసు వారు వారానికొక మాత్ర తప్పనిసరిగా ఐరన్ మాత్ర వేసుకోవాలి. సంబంధిత ఎఎన్ఎం హిమోగ్లోబిన్ స్థాయిని పరీక్షించాలన్నారు. స్కూళ్లలో ఐరన్ మాత్రలు ప్రతి నెలా 50 శాతం పంపిణీ జరిగిన వెంటనే ఇండెంట్ పెడితే మిగతా 50 శాతం పంపిణీ చేయడానికి ముందే పంపించే ప్రయత్నం చేస్తామన్నారు. ముఖ్యంగా గ్రామీణ, గిరిజన ప్రాంతాల్లో రక్తహీనత బాధితులకు చికిత్స అందించే విషయంలో ఏమాత్రం అలసత్వం జరక్కుండా ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. రక్తహీనత లేకపోయినా గర్భిణిలు రోజుకో ఐరన్ మాత్రను 180 రోజులు తప్పకుండా వాడాలని, రక్తహీనత ఉన్నవారు రోజుకు రెండు మాత్రలు వేసుకోవాలని, హిమోగ్లోబిన్ పరీక్షను ప్రతి నెలా ఎఎన్ ఎం చేస్తారన్నారు.మధ్యస్త, తీవ్ర రక్తహీనత ఉన్నవారికి ఐరస్ సుక్రోజ్ ఇంజక్షన్లు ఇస్తారనీ, అవసరాన్ని బట్టి బ్లడ్ ట్రాన్స్‌ఫ్యూజన్ కూడా చేస్తారని, ఈ కార్యక్రమాలన్నీ అమలయ్యేలా డిఐఓలు, డిపిహెచ్ఎన్ ఓలు సంబంధిత శాఖల అధికారులతో సమన్వయం చేసుకోవాలన్నారు. రక్త హీనత లేని 20 నుండి 49 ఏళ్ల మధ్య వయసున్న మహిళలందరూ తప్పని సరిగా వారానికొక ఐరన్ మాత్ర వేసుకునేలా అవగాహన కల్పించాలన్నారు. టెస్ట్, ట్రీట్మెంట్, టాక్(టి3) పై పెద్ద ఎత్తున ప్రచారంచేసి అవగాహన కల్పించాలని డాక్టర్ దేవి తెలిపారు. రాష్ట్రంలోని గిరిజన ప్రాంతాల్లో రక్తహీనత ఎక్కువగా ఉందని, గిరిజన సంక్షేమ శాఖతో సమన్వయం చేసుకుని దీన్ని నివారించేందుకు పటిష్టమైన చర్యలు తీసుకోవాలని. మలేరియా, సికిల్ సెల్ ఎనీమియా, తలసీమియా వ్యాధుగ్రస్తుల్ని గుర్తించి వెంటనే చికిత్స అందించే దిశగా కృషి చేయాలని ఆమె కోరారు. సికిల్‌సెల్ ఎనీమియా నివారణకు ప్రత్యేక మిషన్ ను కూడా కేంద్ర ప్రభుత్వం ప్రారంభించిందన్నారు. సికిల్‌సెల్ ఎనీమియా ఉన్నవారిని గుర్తించి జిల్లా స్థాయి ఆసుపత్రులకు రిఫర్ చేసి సరైన వైద్యం అందేలా చర్యలు తీసుకోవాలన్నాఆరు. మలేరియాగా నిర్ధారణైన కేసులకు తప్పనిసరిగా ఎనీమియా పరీక్ష కూడా చేయాలన్నారు. వైద్యారోగ్య శాఖ (మలేరియా) డిడి డాక్టర్ రామనాథరావుతో పాటు ఐసిడియస్, విద్యా, గిరిజన సంక్షేమ శాఖల డీడీలు, జేడీలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## వికలాంగులకు స్థానిక సంస్థల్లో నామినేటెడ్ పోస్టు ఇవ్వాలి

**హైదరాబాద్ :** ఛత్తీస్ గడ్, రాజస్థాన్ రాష్ట్రాల్లో మాదిరిగా వికలాంగులకు స్థానిక సంస్థల్లో నామినేటెడ్ పోస్టు ఇవ్వాలని వికలాంగుల నెట్ వర్క్ ప్రెసిడెంట్ నల్లగొండ శ్రీనివాసులు విజ్ఞప్తి చ్జేసారు. ఈ మేరకు శనివారం గాంధీ భవన్ లో జరిగిన ప్రజాపాలన కార్యక్రమం లో పిసిసి ప్రతినిధుల బృందం ఆయిల్ శీడ్స్కార్పొరేషన్చర్మెన్ జంగా రాఘవ రెడ్డి, పిసిసి వికలాంగుల చర్మెన్ వీరయ్య లను కలిసి వినతి పత్రం సమర్పించారు.ంఎఅఅ మానిఫెస్టో హమీ ప్రకారం అప్పటి కాంగ్రెస్స ఛత్తీస్ గడ్, రాజస్థాన్ రాష్ట్రాల్లో మాదిరిగా వికలాంగులకు స్థానిక సంస్థల్లో నామినేటెడ్ అవకాశాలు ఇవ్వాలని వినతి పత్రం లో పేర్కొన్నారు. ఛత్తీస్గఢ్ , రాజస్థాన్ ఇటీవల తమిళనాడు రాష్ట్రాల్లో అధికారిక గజెట్, బిల్లు చట్టాల ప్రతులను, ంఎఅఅ మానిఫెస్టో కాపీని, చట్టంలోని ముఖ్య వివరాలను× ఆమెకు అందించడం జరిగింది. ఇటీవల తమిళనాడులో కూడా ముఖ్యమంత్రి వికలాంగులకు స్థానిక సంస్థల్లో వికలాంగులకు రిజర్వేషన్లు ప్రకటన చేసిన వివరాలు

# బంజారా బిడ్డ మిము మరువదు ఈ గడ్డ

-ఎల్ హెచ్ పిఎస్ నేత భద్రూ నాయక్ ఆద్వర్యంలో మాజీ ఎమ్మెల్యే మదన్ లాల్ కు ఘన నివాళులు

-మదన్ లాల్ సంస్మరణ సభకు హాజరైన పలువురు సామాజిక ఉద్యమకారులు

మదన్ లాల్ ఆశయ సాధనకు పాటు పడదామని ప్రతిజ్ఞ



**ఖమ్మం( సూర్య ప్రతినిధి)** తన చివరి శ్వాస వరకు గిరిజనుల హక్కుల కోసం. గిరిజనుల సంక్షేమం కోసం. వైరా నియోజకవర్గ సమగ్ర అభివృద్ధి కోసం పరితపించిన మహా నేత బంజారా ముద్దుబిడ్డ వైరా మాజీ ఎమ్మెల్యే భానోత్ మదన్ లాల్ అకాల మరణం గిరిజన ఉద్యమాలకు సమకాలిన రాజకీయాలకు తీరనిలోటని బిఆర్ఎస్ జిల్లా నాయకులు ఎస్బిఐటీ విద్యా సంస్థల అధినేత ఆర్జెసి కృష్ణ మదన్ లాల్ సోదరుడు భానోత్ సుందర్ లాల్ డీసిసిబి మాజీ చైర్మన్ బిఆర్ఎస్ సీనియర్ నాయకులు కూరాకుల నాగభూషణం ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కమిటీ సభ్యులు మాల మహానాడు రాష్ట్ర నాయకులు గుంతేటి వీరభద్రం మహిళా న్యాయవాది షేక్ నజీమా గిరిజన సమాఖ్య జిల్లా కార్యదర్శి వీరన్న నాయక్ అన్నారు.శనివారం ఖమ్మం లోని జిల్లా పరిషత్ మీటింగ్ హాల్లో లంబాడ హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు భానోత్ బద్రు నాయక్ అధ్యక్షతన మాజీ ఎమ్మెల్యే మదన్ లాల్ సంస్మరణ సభ ఘనంగా జరిగింది.ఈ కార్యక్రమానికి జిల్లాకు చెందిన వివిధ సామాజిక సంఘాల ప్రముఖులు ఉద్యోగ సంఘాల ప్రతినిధులు బహుజన సంఘాల నాయకులు న్యాయవాదులు జర్నలిస్టులు మహిళా సంఘాలు సహా కవులు రచయితలు గాయకులు పలువురు ప్రముఖులు హాజరయ్యారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైరా నియోజకవర్గ అభివృద్ధి కోసం ఎమ్మెల్యేగా ఉన్న సందర్భంగానూ తాను ఎమ్మెల్యేగా లేకపోయినా ప్రజల అభివృద్ధి కోసం భానోత్ మదన్ లాల్ అలుపెరగని కృషి చేశారని గుర్తు చేసుకున్నారు. ప్రధానంగా సాధారణ పేద కుటుంబం నుంచి వచ్చిన మదన్ లాల్ ఆత్మవిశ్వాసంతో అంచలంచలుగా ఎదిగి సమాజంలో ఎమ్మెల్యే స్థాయికి ఎదిగి తన జాతి కోసం తన జాతి సంక్షేమం కోసం శాసనసభలోను శాసనసభ బయట విశేషంగా కృషి చేశారని అన్నారు. ఆయన అకాల మరణం గిరిజన ఉద్యమాల కు దళిత బహుజన సామాజిక వర్గాల ఐక్య పోరాటాలకు ఆయా శ్రేణులకు తీరని లోటని వారన్నారు. రఘునాథపాలెం మండలం ఈర్లపూడి అనే చిన్న గ్రామం నుంచి తొలుత ప్రభుత్వ ఉపాధ్యాయులుగా ఎదిగారని అన్నారు. ప్రజల కోసం చేసిన ఉద్యమాల ఫలితంగా తాను కేసుల పాలై సబ్ ఇన్స్పెక్టర్ ఉద్యోగాన్ని సైతం రాష్ట్ర స్థాయిలో మొదటి ర్యాంకును సాధించి కూడా ప్రజల కోసం పదవిని త్యాగం చేయాల్సి వచ్చింది అని గుర్తు చేశారు.తను ప్రాతినిధ్యం వహిస్తున్న వైరా నియోజకవర్గంలో పాటు తను పుట్టి పెరిగిన రఘునాథపాలెం మండలాన్ని సైతం అన్ని విధాలుగా సమగ్ర అభివృద్ధి చేసిన ఘనత బానోత్ మదన్ లాల్ దే అని అన్నారు.ఖమ్మం నగరం నడిబొడ్డున బంజారా భవన్ నిర్మాణానికి స్థల సేకరణ లోను భవన నిర్మాణాన్ని చేపట్టడంలోనూ మదన్ లాల్ ఎంతో కృషి చేశారని పలువురు గుర్తు చేసుకున్నారు.ఆయన ఆశయాలను ఆయన ఆలోచనలను ప్రజలలోకి తీసుకెళ్లి ఆయన గురించి చైతన్యం కలిగించడంతోపాటు ఆయన కలలుగన్న గిరిజన సంక్షేమం కోసం కృషి చేయడమే మనందరం ఆయనకు ఇచ్చే ఘన నివాళి అని అన్నారు.ఆయన తనయుడు మృగేందర్ లాల్ ఐఏఎస్ ఆఫీసర్ కావాలని ఎన్నో కలలుగని నిజం చేసుకున్నారని గుర్తు చేశారు. ఆనందంగా కుటుంబంతో గడపాల్సిన సమయంలో ఆయన తిరిగినాని లోకాలకు వెళ్లడం ఆయన కుటుంబానికి తీరని నష్టమని అయినా ఆయన కుటుంబానికి మనందరం అండగా నిలుస్తామని ఒకరికొకరు హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా అహ్మదాబాద్ విమాన ప్రమాదంలో మృతి చెందిన మృతులకు మదన్ లాల్ మృతికి సూచనగా రెండు నిమిషాలు మౌనం పాటించిన అనంతరం మదన్ లాల్ చిత్రపటానికి నివాళులర్పించి ఆయన సంస్మరణ సభను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వీరన్న నాయక్ శోభన్ నాయక్ లక్ష్మణ్ నాయక్ బీ పీ నాయక్ ఉపేంద్ర బాయి శంకర్ నాయక్ భీముడు నాయక్ మంగ్యా నాయక్ శ్రీనివాస్ నాయక్ నెహ్రూ నాయక్ సుశీల భాయి జ్యోతిబాయి త్రివేణి భాయి బహుజన ఉద్యమకారులు షేక్ నజీమా పి రాంబాబు నరేంద్ర కాపు ఆదినారాయణ లింగబోయిన లక్ష్మణ్ తిరుపతి యాదవ్ లలిత నాయక్ రవి నాయక్ గుండెపోగు అఖిల్ రావుల వెంకటేశ్వర్లు గొట్టిముక్కల శ్రీనివాస్ సంజీవరావు నాగేశ్వరరావు వీరనారిమణుల ఆశయ సాధన సమితి కమిటీ నాయకురాలు స్పందన సరోజినీ లక్ష్మి ఝాన్సీ చందు ప్రమీల సుభద్ర నాగేంద్ర కవిత లత కోమలి తదితరులు పాల్గొన్నారు.

### తమ్మిడి హట్టికి బదులుగా మేడిగడ్డ ఎంపిక చేయడమే

# ముమ్మాటికి రాజకీయ నిర్ణయమే..

**హైదరాబాద్ :** తమ్మిడి హట్టికి బదులుగా మేడిగడ్డ ఎంపిక చేయడమే ముమ్మాటికి రాజకీయ నిర్ణయమేనని ప్రజల్ని మోసం చేసినవారిని వదిలి పెట్టేది లేదని బీజేపీ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షుడు డా. ఎన్.వి.ఎస్.ఎస్. ప్రభాకర్ హెచ్చరించారు.శనివారం పార్టీ కార్యాలయం లో మీడియా సమావేశం లో మాట్లాడుతూ పీసీ ఘోష్ కమిషన్ విచారణ పూర్తయినట్టు ఇటీవల పత్రికల ద్వారా వార్తలు వచ్చాయి. కమిషన్ కాలపరిమితి పొడిగింపుల అనంతరం తుది విచారణ పూర్తయిందని, నివేదిక త్వరలో ప్రభుత్వానికి అందించబోతు న్నట్టు ప్రకటించారు. ఈ తుది విచారణలో పాల్గొన్న వారంతా "క్యాబినెట్ నిర్ణయమే" అంటుండటం గమనార్హం. సాంకేతిక విషయాలు తమకు తెలియవని, నిపుణుల సూచనల ప్రకారమే జరిగిందని పేర్కొన్నారు. ఇది పూర్తిగా క్యాబినెట్ ఉపసంఘం తీసుకున్న నిర్ణయం ఆధారంగా జరిగిందన్న వాదన వల్ల తప్పిదానికి బాధ్యత ఎవరిదన్నది ప్రజలకు స్పష్టంగా తెలియకుండానే మిగిలిపోతోంది.మధ్య మధ్యలో సిడబ్ల్యూసీ పేరు ఎత్తుతూ తప్పించుకోవడానికి కబుర్లు చెప్పినట్టు కనిపిస్తోందన్నారు. చేసిన తప్పును అంగీకరించి ప్రజల ముందు బహిరంగంగా నివేదించి ఉంటే నైతికత కలిగిన నాయకత్వంగా గుర్తింపు పొందేది. కానీ "అనారోగ్యం" అనే కారణంతో బహిరంగ విచారణకు రావడం మానుకుంటూ, ఏకాంతంగా మాట్లాడతాను అని చెప్పిన తీరు ప్రజల్లో అనుమానాలకే దారి తీస్తోంది. ఈ దశలో అసలు ఎవరు ఏం చెప్పాలనుకుంటున్నారు? ఏమి దాచాలనుకుంటున్నారు? కాళేశ్వరం పనులు ప్రారంభమైనప్పటి నుంచే సిఏజి వార్షిక నివేదికల ద్వారా ఈ ప్రాజెక్టు ఫీజబుల్ కాదని, వ్యయప్రయో జన సంబంధం లేదు అని అన్నారు. కాంట్రాక్టర్లకు అనుకూ లంగా వ్యవహరించారని స్పష్టంగా పేర్కొంటూ వచ్చింది. అయినా ప్రభుత్వం చెల్లింపులు కొనసాగించడమే కాక,



అక్రమాలకు ఆస్కారం కలిగింది. రాష్ట్ర పబ్లిక్ అకౌంట్స్ కమిటీ (ఖంఅ) కూడా ప్రతి సంవత్సరం ఈ ప్రాజెక్టులో జరిగిన తప్పులను, అవకతవకలను ఎత్తిచూపింది. అయినా అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ ఒక్కసారి కూడా చర్యలు తీసుకోవడం గానీ, లోపాలు సరిచూడడం గానీ జరగలేదు.ప్రతిదానికీ "క్యాబినెట్ నిర్ణయం" అన్నదే నడుస్తోంది. అంటే మేము ఒక్కరే దోచుకోలేదు, క్యాబినెట్ మొత్తమే దోచుకుందన్న అర్థమా? కాళేశ్వరం కాలువలు కొట్టుకుపోయినట్టు వార్తలు నిజమా కాదా? కాలువలు కుంగిపోయిన మాట వాస్తవమా కాదా? బ్యారేజ్‌కి బీటలు పడటం జరిగిందే కదా? అని ప్రబాకర్ ప్రశ్నించారు.ఇవన్నీ దేశం మొత్తానికి తెలిసిన విషయాలే. దీని గురించి ముఖ్యమంత్రి నోరు విప్పాల్సిన సమయం ఆసన్నమైంది.తమ్మిడి హట్టికి బదులుగా మేడిగడ్డ ఎంపిక చేయడమే ముమ్మాటికి రాజకీయ నిర్ణయమే. కాంగ్రెస్ ప్రభుత్వం తమ్మిడి హట్టికి టెండర్లు పిలిచి పనులు ప్రారంభించింది. అనంతరం వచ్చిన కేసీఆర్ ప్రభుత్వం టెండర్లను మార్చకుండా అదే సంస్థలకు మేడిగడ్డ అప్పగించడం వెనుక అసలు ఉద్దేశం ఏమిటో ఇప్పటికీ వివరణ రావాల్సిన అవసరం ఉంది. భారతదేశంలో లేదా ఏ రాష్ట్రంలో అయినా ఇన్నిసార్లు అంచనాలు పెరిగిన ప్రాజెక్ట్‌ను చూసిన దాఖలాలు లేవు. సాధారణంగా ప్రాజెక్టుల ఖర్చు ఎస్కలేషన్ కొన్ని కారణాల వల్ల జరిగితే అది సహజం. కానీ కాళేశ్వరం ప్రాజెక్టు విషయంలో అంచనాలు డబుల్, ట్రిపుల్‌గా మారిపోయాయి. ఈ విషయంలో పీసీ ఘోష్ సమాధానం ఇవ్వాల్సిన అవసరం ఉంది. అంతేకాదు, టెండర్లు పిలవకుండానే అప్పగించడమో, సిఏజీ స్పష్టంగా "జనిటబీవ టజీలనీబీతీ బినీ బిష్టవ ఇాీనీనిబితీజీఇాబినీతీ" అన్న అంశాన్ని ఎత్తిచూపడమో.. ఇవన్నీ అప్పట్లోనే ఆపి, ముఖ్యమంత్రి స్పందించి ఉండాల్సింది. కానీ అప్పుడు స్పందించకపోవడం పెద్ద తప్పిదం.ఇప్పుడు పీసీ ఘోష్ విచారణ ఒక స్కూల్ లో వైవా పరీక్షలా మారింది. ముందుగా ఎవర్ని ఏమి అడుగుతున్నారో చూసి, మూడో వ్యక్తి ప్రిపేర్ అయ్యేలా తయారయ్యే పరిస్థితి కనిపిస్తోందన్నారు.. కనీసం పాస్ మార్కులు కాకపోయినా డీటైన్ కాకూడదనే ప్రయత్నంగా మారింది. అందుకే ఈ విచారణలో పీసీ ఘోష్ రకరకాల కథనాలు చెబుతూ, అన్నీ "క్యాబినెట్ నిర్ణయం" కింద తీసుకురావడం ఆశ్చర్యంగా ఉందన్నారు..కాళేశ్వరం ప్రాజెక్టు కుంగిపోయిన తర్వాత, కాలువలు కొట్టుకుపోయిన తర్వాత, మోటార్లు మొరాయించిన తర్వాత, బ్యారేజ్‌కు బీటలు వారిన తర్వాత నీరు నిల్వ ఉంచలేమన్న విషయమే ప్రధానంగా చర్చకు వచ్చింది. కొత్త ప్రభుత్వం ఏర్పడిన తర్వాతనే ఈ సమస్యను నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీకి నివేదించారు. ప్రతి రాష్ట్రంలో స్టేట్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ ఉంటుందన్న విషయం తెలిసిందే. కానీ అప్పటి ప్రభుత్వ కాలంలో, ఈ మేడిగడ్డ గాని, అన్నారం గాని, సుందిల్ల గాని ప్రాజెక్టులకు సంబంధించి, స్టేట్ డ్యామ్ సేఫ్టీ అథారిటీకి ఒకసారి కూడా విషయాలను తెలియజేయలేదు. వీటి పరిశీలన కోసం విజిట్ చేయాలని కూడా ప్రయత్నించలేదు. అంతా నా వల్లే... పారుతున్న నీళు ,, పండుతున్న పంట, వస్తున్న దిగుబడి అన్నట్టుగా అప్పటి ముఖ్యమంత్రి చెప్పడం విచారకరమన్నారు.

### బీసీ రిజర్వేషన్లు పెంచిన తరువాతే

# స్థానిక సంస్థల ఎన్నికలు జరపాలి

**హైదరాబాద్ :** తెలంగాణ జాగృతిలో విద్యార్థి నాయకులు పెద్ద ఎత్తున చేరారు. వారికి ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత కండువా కప్పి తెలంగాణ జాగృతిలోకి ఆహ్వానించారు. ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత మాట్లాడుతూ సామాజిక తెలంగాణ సాధనకు విద్యార్థి లోకం కదిలిరావాలి. తెలంగాణ ఉద్యమంలో విద్యార్థులు ముందు వరుసలో ఉండి కొట్లాడారు. తెలంగాణ ఉద్యమంలో విద్యార్థులు కీలక పాత్ర పోషించారు. అదే స్పూర్తితో సామాజిక తెలంగాణ సాధన ఉద్యమంలో విద్యార్థులు ముందు వరుసలో ఉండాలి. సామాజిక తెలంగాణను సాధించడానికి విద్యార్థులు నడుం బిగించాలని అన్నారు. బీసీ బిల్లులు కేంద్రం వద్ద పెండింగ్ లో ఉండగానే స్థానిక సంస్థల ఎన్నికలను నిర్వహించాలన్న ఆలోచన సరికాదు. బీసీలకు 42 రిజర్వేషన్లకు ఇవ్వకుండా ఎన్నికలు నిర్వహిస్తే చూస్తూ ఊరుకోబోము. 42 శాతం రిజర్వేషన్లు కల్పించిన తర్వాతే ఎన్నికలు నిర్వహించాలి. కర్నాటకలో కులగణన ఎలా చేయాలో అక్కడి సీఎం సిద్దరామయ్యకు నేర్పించానని సీఎం రేవంత్ రెడ్డి చెప్పుకుంటున్నారు. సీఎం ఈ



ప్రకటన చేసిన గంట సేపటికే కాంగ్రెస్ అధికారికంగా ఒక ఫోటో విడుదల చేసింది . ఆ ఫోటోలో రాహుల్ గాంధీ, మల్లికార్జున ఖర్గే, సిద్దరామయ్య, డీకే శివకుమార్ ఉన్నారు కానీ రేవంత్ రెడ్డి మాత్రం లేరని అన్నారు. దీన్ని బట్టే రేవంత్ రెడ్డి ఎన్ని అబద్దాలు ఆడుతున్నారో అర్థమవుతోంది. రాహుల్ గాంధీ దర్శనం లేక సీఎం రేవంత్ రెడ్డి విలవిలలాడుతున్నారు. దర్శనాల సంగతి పక్కనబెట్టి ప్రజా సమస్యలపై సీఎం దృష్టిపెట్టాలని అన్నారు. ఆర్ఎస్ఎస్ స్కూల్, టీడీపీ కాలేజీలో చదువుకున్నానని.. జాబ్ కాంగ్రెస్ లో చేస్తున్నానని సీఎం అన్నారు. చేస్తున్న జాబ్ లో కూడా రేవంత్ రెడ్డికి పాస్ మార్కులు రావడం లేదు. ఢిల్లీకి వెళ్లడంలో రేవంత్ రెడ్డి హాఫ్ సెంచరీ చేశారు. కనీసం మంత్రివర్గాన్ని కూర్పు చేసుకోలేని సీఎం రేవంత్ రెడ్డి. ఇంత అసమర్థ, బలహీన ముఖ్యమంత్రిని గతంలో ఎప్పుడూ చూడలేదు. ఉమ్మడి రాష్ట్రంలో చివరి ముఖ్యమంత్రి కిరణ్ కుమార్ రెడ్డి కూడా ఇంత బలహీనంగా లేకుండే నని అన్నారు. తెలంగాణ ఆత్మగౌరవాన్ని రేవంత్ రెడ్డి ఢిల్లీలో తాకట్టు పెడుతున్నారు. విద్యార్థల సమస్యలు, విద్యారంగ పోరాటాలు చేయాల్సిన అవసరం ఉంది. దాదాపు 8 వేల కోట్ల మేర ఫీజు రియింబర్స్ మెంటు బకాయిలు ఉన్నాయని అన్నారు. తక్షణమే ఫీజు రియింబర్స్ మెంట్ బకాయిలు విడుదల చేయాలని డిమాండ్ చేస్తున్నాం. విద్య భరోసా కార్డులు పంపిణీ చేస్తామని కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీని విస్మరిస్తోంది. తెలంగాణ జాగృతి విద్యార్థి విభాగం మెరుపులా పనిచేయాలని అన్నారు.

## బిజినెస్

### సన్ ఫార్మాకు కొత్త ఎండీ..
### టాప్ మేనేజ్‌మెంట్‌లో మార్పులు



ఔషధ రంగ దిగ్గజం సన్ ఫార్మా టాప్ మేనేజ్‌మెంట్‌లో మార్పులు, చేర్పులు చేపట్టింది. ఇందులో భాగంగా కీర్తి గనోర్కర్ కంపెనీ ఎండీగా పదోన్నతి పొందారు. దిలీప్ సంఘ్వీ స్థానంలో సెప్టెంబర్ 1 నుంచి ఆయన బాధ్యతలు చేపడతారు. ఎగ్జిక్యూటివ్ చైర్మన్‌గా సంఘ్వీ కొనసాగుతారు. నార్త్ అమెరికా విభాగం ప్రెసిడెంట్, సీఈవో అభయ్ గాంధీ తప్పుకోనుండటంతో ఆయన స్థానంలో రిచర్డ్ ఆస్క్రాఫ్ట్ చేరతారని కంపెనీ తెలిపింది. ఎంబీఏ, కెమికల్ ఇంజినీర్ అయిన గనోర్కర్ 1996 నుంచి సన్ ఫార్మాలో వివిధ విభాగాల్లో పని చేశారు. 2019 జూన్ నుంచి సన్ ఫార్మా భారత విభాగానికి గనోర్కర్ నేతృత్వం వహిస్తున్నారు. ఆయన సారథ్యంలో వ్యాపారం, మార్కెట్ వాటా నిలకడగా పెరిగిందని సంస్థ వివరించింది. స్పెషాలిటీ విభాగాలు, జపాన్.. యూరప్ మార్కెట్లలోకి కూడా సన్ ఫార్మా విస్తరించడంలో గనోర్కర్ కీలక పాత్ర పోషించారని పేర్కొంది.

### ఐపీఓ క్యాలెండర్:
### 6 సబ్‌స్క్రిప్షన్లు, 5 లిస్టింగ్‌లు




**ఇంటర్నెట్ డెస్క్:** దలాల్ స్ట్రీట్‌లో ఐపీఓల సందడి కొనసాగుతోంది. స్టాక్ మార్కెట్ నుంచి నిధులు సమీకరించేందుకు వచ్చే వారంలో ఆరు కంపెనీలు పబ్లిక్ ఇష్యూకి వస్తున్నాయి. ప్రధాన బోర్డు నుంచి ఒక కంపెనీ, ఎస్ఎంఈ విభాగం నుంచి ఐదు సంస్థలు రానున్నాయి. ఇక ఇప్పటికే సబ్‌స్క్రిప్షన్ పూర్తి చేసుకున్న ఐదు కంపెనీలు వచ్చే వారంలో లిస్ట్ కానున్నాయి. ప్రధాన బోర్డు నుంచి అరిస్‌ఇన్‌ఫ్రా సొల్యూషన్స్ పబ్లిక్ ఇష్యూకి వస్తోంది. ఈ ఐపీఓ సబ్‌స్క్రిప్షన్ జూన్ 18న ప్రారంభమైన 20న ముగుస్తుంది. ధరల శ్రేణి రూ.210-222గా కంపెనీ నిర్ణయించింది. ఐపీఓ ద్వారా రూ.499.60 కోట్లు సమీకరించాలని భావిస్తోంది. జేఎం ఫైనాన్షియల్, ఐఐఎఫ్ఎల్ క్యాపిటల్ సర్వీసెస్, నువామా వెల్త్ మేనేజ్‌మెంట్ బుక్ రన్నింగ్ మేనేజర్లుగా వ్యవహరిస్తున్నారు. ఎస్ఎంఈ విభాగం నుంచి పాటిల్ ఆటోమేషన్ ఐపీఓకు వస్తోంది. పబ్లిక్ ఇష్యూ ద్వారా మొత్తం రూ.69.61 కోట్లు సమీకరించాలని కంపెనీ లక్ష్యంగా పెట్టుకుంది. ఈ ప్రక్రియ మొత్తం తాజా షేర్ల జారీ ద్వారా నిర్వహించనుంది. 58 లక్షల షేర్లు జారీ చేయనుంది. ధరల శ్రేణి రూ.114- 120గా నిర్ణయించారు. ఐపీఓ సబ్‌స్క్రిప్షన్ జూన్ 16న ప్రారంభమై 18న ముగియనుంది.

## బ్యాంకుల్లో గోల్డ్ లోన్ తీసుకుంటున్నారా?
# ఒక్కసారి ఆలోచించండి!



**హైదరాబాద్ :** మీకు గోల్డ్ లోన్ కావాలా? వెంటనే కావాలా? కుదువబెట్టిన బంగారం తక్కువ వడ్డీకి మరో చోట పెట్టాలనుకుంటున్నారా? వంటి ప్రకటనలు ఆకట్టుకుంటాయి. ప్రజల ఆర్థిక అవసరాల కోసం గోల్డ్ లోన్లు ఒక ఆకర్షణీయ ఎంపికగా కనిపిస్తాయి. అయితే, రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా తాజాగా జారీ చేసిన నూతన నిబంధనలు గోల్డ్ లోన్ తీసుకునే వారికి కొత్త సవాళ్లను తెచ్చిపెట్టాయి. అవి ప్రజల పాలిట పిడుగులా మారాయి. గోల్డ్ లోన్ల చెల్లింపు కాలం, వడ్డీ రేట్లు, ఇతర షరతులు కఠినతరంగా మారాయి. ఒక్కో బ్యాంకులో ఈ నిబంధనలు వేర్వేరుగా అమలవుతున్నాయి. కానీ, రుణగ్రహీతలు ఇకపై జాగ్రత్తగా ఆలోచించాల్సిన సమయం ఆసన్నమైంది. వైద్య చికిత్స కోసం, పిల్లల చదువుల కోసం, వ్యాపారం నిమిత్తం, వ్యవసాయ అవసరాల కోసం తీసుకొనే రైతులు, మహిళలు, యువత ఇకపై జాగ్రతగా ఆలోచించాల్సిన పరిస్థితి ఏర్పడింది. తీసుకున్న అప్పు మొత్తం వడ్డీసహా ఏడాదిలోగా చెల్లించాలంటే యాడికెళ్లి తేవాలని బాధపడవద్దు. ముందే ఆర్థిక పరిస్థితులను అంచనా వేసుకొని గోల్డ్‌లోను కోసం ముందుకెళ్లాల్సి ఉన్నది. ఎందుకంటే.. ఆర్బీఐ 2025 డ్రాఫ్ట్ మార్గదర్శకాలు గోల్డ్ లోన్లపై కఠిన నియంత్రణలను తీసుకొచ్చింది. గతంలో గోల్డ్ లోన్ తీసుకుంటే ఏడాదికి ఏడాది రెన్యూవల్ చేసుకొనే సౌలభ్యం ఉండేది. కానీ, ఇప్పుడు దానికి తొలగించారు. 12 నెలలు గరిష్ఠ పరిమితి విధించారు. 12 నెలలు దాటితే కచ్చితంగా రుణంతోపాటు వడ్డీ మొత్తం చెల్లించాల్సిందే. మళ్లీ రుణంగా కూడా అదే రోజు ఇవ్వరు. రుణం చెల్లించిన తర్వాత మరుసటి రోజు తిరిగి ఆ బంగారం ద్వారా రుణం నిబంధన పెట్టారు.

**నిబంధనల్లో కీలక అంశాలు**

లోన్-టు-వాల్యూ నిష్పత్తి ప్రకారం బంగారం విలువలో 75 శాతం వరకు మాత్రమే రుణం పొందవచ్చు. రుణ మొత్తాన్ని వడ్డీతోసహా గరిష్ఠంగా 12 నెలల్లోగా చెల్లించాలి. ఈఎంఐ ఆధారిత రుణాలకు 36 నెలలు వరకు గడువు ఉన్నది. రుణం పునరుద్ధరించాలంటే కూడా కొన్ని షరతులు విధించింది. రుణం స్టాండర్డ్ స్థితిలో ఉండాలి. మొత్తం వడ్డీ చెల్లించబడి, కొత్త క్రెడిట్ అంచనా ఉండాలి. బంగారం విలువ నిర్ధారణ, వేలం ప్రక్రియలో పూర్తి పారదర్శకత తప్పనిసరిగా ఉండాలి. రుణ చెల్లింపు విఫలమైతే, బంగారం వేలం వేస్తారు. ఈ మేరకు రుణగ్రహీతకు సమాచారం ఇస్తారు. ఈ నిబంధనలు రుణగ్రహీతల రక్షణ, పారదర్శకతను పెంచడానికి ఉద్దేశించినవైనప్పటికీ, చెల్లింపు కాలం తగ్గడం, కఠిన షరతులు ప్రజలకు ఆర్థిక ఒత్తిడిని తెచ్చిపెట్టే ప్రమాదం ఉన్నది.

**ఒక్కో బ్యాంకు ఒక్కో వడ్డీ**

గోల్డ్ లోన్ల వడ్డీ రేట్లు, ప్రాసెసింగ్ ఫీజులు కూడా బ్యాంకును బట్టి మారుతున్నాయి. కొన్ని బ్యాంకులు 88 శాతం వడ్డీ వేస్తే, మరికొన్ని కొంత ఎక్కువగా, మరికొన్ని తక్కువ వడ్డీలు విధిస్తున్నాయి. ప్రాసెసింగ్ ఫీజు విషయంలో కూడా వివిధ టారీఫ్‌లను కొనసాగిస్తున్నాయి. కొన్ని బ్యాంకులు 3 లక్షల వరకు ప్రాసెసింగ్ ఫీజు విధించకపోగా, మరికొన్ని బ్యాంకులు విధిస్తున్నాయి.

## హోమ్‌లోన్ వడ్డీ రేట్లు తగ్గించిన ఎస్‌బీఐ.. తాజా రేట్లు ఇవే!

**ఢిల్లీ:** ప్రభుత్వరంగ బ్యాంకింగ్ దిగ్గజం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రుణ గ్రహీతలకు గుడ్‌న్యూస్ చెప్పింది. ఆర్‌బీఐ రెపో రేటును తగ్గించిన నేపథ్యంలో హోమ్‌లోన్‌లపై వడ్డీని తగ్గించింది. ఎక్స్‌టర్నల్ బెంచ్ మార్క్ ఆధారిత లెండింగ్ రేట్ రేటులో 50 బేసిస్ పాయింట్ల మేర కోత పెట్టింది. సవరించిన వడ్డీ రేట్లు జూన్ 15 నుంచి అమల్లోకి రానున్నాయి. ఆర్‌బీఐ ప్రకటన నేపథ్యంలో ఇప్పటికే పలు ప్రభుత్వ, ప్రైవేటు రంగ బ్యాంకులు వడ్డీ రేట్ల ప్రయోజనాన్ని వినియోగదారులకు బదిలీ చేస్తున్నట్లు ప్రకటించాయి.

ఆధార్ ఫ్రీ డాక్యుమెంట్ల అప్‌లోడ్ గడువు మరోసారి పొడిగింపు

రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా తాజాగా 50 బేసిస్ పాయింట్లు తగ్గించింది. దీంతో రెపో రేటు 5.50 శాతానికి దిగొచ్చింది. ఈ నేపథ్యంలో రుణ రేట్లను ఎస్‌బీ సవరించింది. ఎక్స్‌టర్నల్ బెంచ్ మార్క్ (ఈబీఆర్) 8.65 శాతం నుంచి 8.15 శాతానికి తగ్గించింది. హోమ్‌లోన్, ఎంఎస్ఎంఈ, రిజర్వ్ బ్యాంక్ సూచించిన కొన్ని రుణాలకు ఈబీఎల్ఆర్ వర్తిస్తుంది. రుణ గ్రహీత సిబిల్ స్కోరు ఆధారంగా హోమ్‌లోన్ 7.50 శాతం నుంచి 8.45 శాతం మధ్య లభిస్తాయి. ఇప్పటికే రుణాలు తీసుకున్న వారితో పాటు, కొత్తగా రుణాలు తీసుకునే వారికీ ప్రయోజనం చేకూరనుంది. గృహ రుణాలకు రెపోరేటును అనుసంధానం చేసేందుకు ఈబీఎల్ఆర్ విధానాన్ని 2019 అక్టోబర్ 1 నుంచి ఎస్‌బీఐ అనుసరిస్తోంది.

స్పెషల్ ఎఫ్‌డీ వడ్డీ రేట్లు కోత




హోమ్‌లోన్ వడ్డీ రేట్లతో పాటు స్పెషల్ ఎఫ్‌డీ స్కీమ్ 'అమృత్ వృష్టి' వడ్డీ రేట్లనూ ఎస్‌బీఐ సవరించింది. ఈ స్కీమ్‌లో ఇది వరకు ఇస్తున్న వడ్డీపై 25 బేసిస్ పాయింట్లను కోత పెట్టింది. ఇకపై 444 రోజుల కాలవ్యవధి కలిగిన ఈ పథకంలో సాధారణ పౌరులకు 6.60 శాతం వడ్డీ లభిస్తుంది. జూన్ 15 నుంచి ఈ రేట్లు అమల్లోకి రానున్నాయి. సీనియర్ సిటిజన్లకు 7.10 శాతం, సూపర్ సీనియర్ సిటిజన్లకు 7.20 శాతం వడ్డీ లభిస్తుంది. ఇతర ఎఫ్‌డీ స్కీమ్‌లపై 3.3 శాతం నుంచి గరిష్ఠంగా 6.7 శాతం వరకు వడ్డీ ఇస్తోంది.

## ఆస్ట్రేలియా గోడను బద్ధలు కొడుతూ..
# తొలిసారి ఐసీసీ ట్రోఫీ విజేతగా అవతరించిన దక్షిణాఫ్రికా!




అంతర్జాతీయ క్రికెట్‌లో కొత్త అధ్యాయం మొదలైంది. 27 ఏళ్లుగా కళ్లలో వొత్తులు వేసుకొని ఐసీసీ ట్రోఫీ కోసం ఎదురుచూస్తున్న దక్షిణాఫ్రికా కల ఎట్టకేలకు సాకారం అయింది. ఆస్ట్రేలియా గోడను బద్ధలు కొడుతూ ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్ ఫైనల్లో సఫారీ జట్టు విజేతగా అవతరించింది. లార్డ్స్ మైదానంలో వేలాది ప్రేక్షకుల సమక్షంలో టెస్టు గదను మురిపెంగా గుండెలకు హత్తుకుంది. ఆసీస్ నిర్దేశించిన 282 పరుగుల లక్ష్య ఛేదనలో ఎడెన్ మర్క్‌రమ్(136) చిరస్మరణీయ సెంచరీతో కదం తొక్కాడు. కెప్టెన్ తెంబ బవుమా(66) అద్భుత బ్యాటింగ్‌తో అలరించగా.. డేవిడ్ బెడింగమ్(21 నాటౌట్)జతగా మర్క్‌రమ్ జట్టును గెలుపు వాకిట నిలిపాడు. అయితే.. విజయానికి 6 పరుగులకు ముందు అతడు ఔటైనా.. కైలీ వెర్రిన్నే(7 నాటౌట్), బెడింగమ్ లాంఛనం పూర్తి చేయగా.. 5 వికెట్ల తేడాతో సఫారీ టీమ్ గెలుపొందింది. అంతే.. డబ్ల్యూటీసీలో కొత్త ఛాంపియన్ ఆవిర్భవించింది. తొలి రెండు సీజన్లలో న్యూజిలాండ్, ఆస్ట్రేలియా విజేతగా నిలవగా.. ఈసారి తమ వంతు అని సఫారీ జట్టు టెస్టు గదను తన్నుకుపోయింది.

**మర్క్‌రమ్ అద్భుత సెంచరీ**

ఐసీసీ ట్రోఫీని ముద్దాడాలనే దక్షిణాఫ్రికా కల నిజమైంది. లార్డ్స్‌లో తొలి రోజు నుంచి రసవత్తరంగా సాగుతూ.. ఆధిపత్యం చేతులు మారిన్న డబ్ల్యూటీసీ ఫైనల్లో ఆ జట్టు జయకేతనం ఎగురవేసింది. ఏళ్లుగా తమను ఊరిస్తున్న ఐసీసీ టైటిల్‌ను ట్రోఫీని ఒడిసిపట్టింది. కగిసో రబడ(4-59), లుంగి ఎంగిడి(3-38)ల విజృంభణతో రెండో ఇన్నింగ్స్‌లో ఆస్ట్రేలియాను 207కే ఆలౌట్ చేసిన సఫారీ జట్టు.. 282 పరుగుల ఛేదనలో అదరగొట్టింది. ఓపెనర్ ఎడెన్ మర్క్‌రమ్ (136) చిరస్మరణీయ సెంచరీతో కదం తొక్కగా.. చీలమండ గాయంతో బాధపడుతూనే సారథి తెంబ బవుమా(66) ఖతర్నాక్ ఇన్నింగ్స్ ఆడాడు. మూడో రోజు టీ సెషన్ తర్వాత ఆసీస్ బౌలర్లను విసిగిస్తూ స్కోర్ బోర్డును పరుగులు పెట్టించారిద్దరూ. చకచకా సింగిల్స్, డబుల్స్ తీస్తూ లక్ష్యాన్ని కరిగించింది జోడీ. మరికాసేపట్లో మూడో రోజు ఆట ముగుస్తుందనగా హేజిల్‌వుడ్ ఓవర్లో బౌండరీతో మర్క్‌రమ్ శతకం సాధించాడు. దాంతో, 214 పరుగులతో రోజును ముగించింది సఫారీ జట్టు. నాలుగో రోజు విజయానికి 69 పరుగులు అవసరం కాగా.. తొలి సెషన్‌లో మ్యాచ్ ముగించాలనుకున్నారు మర్క్‌రమ్, బవుమా.

**6 పరుగుల దూరంలో..**

కానీ.. రెండో రోజు 6 వికెట్లతో నిప్పులు చెరిగిన కమిన్స్.. తన రెండో ఓవర్లోనే బవుమాను ఔట్ చేసి దక్షిణాఫ్రికాకు షాకిచ్చాడు. ఆ కాసేపటికే ట్రిస్టన్ స్టబ్స్(8)ను స్టార్క్ బౌల్డ్ చేసినా మర్క్‌రమ్, డేవిడ్ బెడింగమ్ (21 నాటౌట్) ద్వయం కంగారూ పడలేదు. హేజిల్‌వుడ్ ఓవర్లో మిడ్‌వికెట్ దిశగా మర్క్‌రమ్ రెండు ఫోర్లు బాదాడు. అయితే.. చరిత్రాత్మక విజయానికి 6 పరుగులు అవసరం కాగా హేజిల్‌వుడ్ ఓవర్లో పెద్ద షాట్ ఆడబోయిన మర్క్‌రమ్.. హెడ్ చేతికి చిక్కాడు. ఆ తర్వాత కైలీ వెర్రిన్నే(7 నాటౌట్) స్టార్క్ బౌలింగ్‌లో బౌండరీ బాదగా .. బవుమా బృందం 5 వికెట్ల తేడాతో విజయం సాధించి ఛాంపియన్ ట్యాగ్ సొంతం చేసుకుంది.

## న్యూజిలాండ్‌తో వైట్‌బాల్ సిరీస్..
## ఉప్పల్ స్టేడియంలో మ్యాచ్..!




ప్రస్తుతం ఇంగ్లండ్ పర్యటనలో ఉన్న భారత పురుషుల జట్టు వచ్చే ఏడాది ఆరంభంలో స్వదేశంలో కీలక సిరీస్‌లు ఆడనుంది. జవనరిలో న్యూజిలాండ్ జట్టు భారత పర్యటనకు రానుంది. ఎనిమిది మ్యాచ్‌ల సిరీస్ కోసం కివీస్ రానున్న నేపథ్యంలో భారత క్రికెట్ నియంత్రణ మండలి వేదికలను ఖరారు చేసింది. శుక్రవారం చూచాయగా 8 స్టేడియాలను బీసీసీఐ ఎంపిక చేసింది. ఇందులో ఉప్పల్ స్టేడియం కూడా ఉండడం హైదరాబాద్‌లోని అభిమానులకు తీపికబురులాంటిదే. న్యూజిలాండ్‌తో భారత జట్టు మూడు వన్డేలు, ఐదు టీ20లు ఆడనుంది. అన్నీ వైట్‌బాల్ మ్యాచ్‌లే కావడంతో ముందస్తుగానే వేదికలను ఖరారు చేసింది భారత బోర్డు. హైదరాబాద్ జైపూర్, మొహాలీ, ఇండోర్, రాజ్‌కోట్, గువాహటి, త్రివేండ్రం, నాగ్‌పూర్ వేదికగా మ్యాచ్‌లు జరపాలని బీసీసీఐ నిర్ణయించింది. జూన్ 14 శనివారం జరుగబోయే బీసీసీఐ సమావేశంలో వేదికలు, మ్యాచ్ తేదీలపై అధికారిక ప్రకటన వెలువడే అవకాశముంది.

రెండు టెస్టుల సిరీస్ ఇంటర్నెట్ డెస్క్: సుదీర్ఘ ఫార్మాట్‌లో డబ్ల్యూటీసీ ఫైనల్ మ్యాచ్ ఎంతో ప్రతిష్ఠాత్మకం. అందుకే, విశేష ప్రేక్షకాదరణ ఉండే ఈ ఉత్కంఠ పోరు కు ఆతిథ్యమిచ్చేందుకు బీసీసీఐ కూడా ఆసక్తి చూపిస్తోంది. కానీ, భారత్ ఆశలకు ఐసీసీ బ్రేక్ వేసినట్లు తెలుస్తోంది. ప్రస్తుతం కొనసాగుతున్నట్లుగానే వచ్చే మూడు సీజన్లలోనూ డబ్ల్యూటీసీ ఫైనల్‌ను ఇంగ్లాండ్‌లోనే నిర్వహించాలని నిర్ణయించినట్లు తెలుస్తోంది. దీనిపై వచ్చే నెలలో అధికారిక ప్రకటన వెలువడే అవకాశం ఉంది. 2021 నుంచి ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్ ఫైనల్స్‌ను నిర్వహిస్తున్నారు. 2023-25 సైకిల్‌లో భాగంగా ఆస్ట్రేలియా, దక్షిణాఫ్రికా మధ్య ప్రస్తుతం డబ్ల్యూటీసీ ఫైనల్ మ్యాచ్ లార్డ్స్ వేదికగా జరుగుతోంది. తాజా సీజన్‌తో కలిపి ఇప్పటివరకు మూడు ఎడిషన్ల ఫైనల్ మ్యాచ్‌లను (సౌతాంప్టన్, ఓవల్, లార్డ్స్) ఇంగ్లాండ్‌లోనే నిర్వహించారు. అయితే, భారత్‌లోనూ ఈ ఫార్మాట్‌కు ఆదరణ పెరుగుతుండటంతో ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్ ఫైనల్ మ్యాచ్‌లకు ఆతిథ్యమిచ్చే అవకాశం

## స్పోర్ట్స్

### ఆఖరి నిమిషంలో తడబాటు..
### టీమిండియాకు ఊహించని ఓటమి!




యూరప్ గడ్డపై భారత జట్టుకు మరో ఓటమి. ఇప్పటికే హాకీ ప్రో లీగ్‌లో నాలుగు పరాజయాలు మూటగట్టుకున్న టీమిండియా శనివారం ఆస్ట్రేలియా చేతిలో కంగుతిన్నది. తొలిఅర్ధ భాగంలో 2 గోల్స్‌తో ఆధిక్యంలో ఉన్న భారత్.. ఆఖర్లో పట్టు సడలించింది. ప్రత్యర్థి ఆటగాళ్లు పెనాల్టీ కార్నర్లను సద్వినియోగం చేసుకున్నారు. దాంతో, ఫార్వర్డ్ ప్లేయర్ అభిషేక్ రెండు గోల్స్‌తో మెరిసినప్పటికీ కంగారూల చేతిలో 2-3తో మ్యాచ్ చేజారింది. హాకీ ప్రో లీగ్‌లో భారత జట్టును వరుస ఓటములు వెంటాడుతున్నాయి. నెదర్లాండ్స్ చేతిలో రెండుసార్లు, అర్జెంటీనాతో ఒక మ్యాచ్‌లో పరాజయం పాలైన టీమిండియా శనివారం కూడా విజయాన్ని అందుకోలేకపోయింది. తొలి అర్ధ భాగంలోనే ఫార్వర్డ్ అభిషేక్ 8వ నిమిషంలో, 35వ నిమిషంలో గోల్ చేయడంతో భారత్ 2-0తో ఆధిక్యంలోకి వెళ్లింది. దాంతో, విజయం కాయం అనిపించింది. కానీ, ఆ తర్వాత పుంజుకున్న ఆసీస్ నాథన్ ఎఫ్రామ్స్ 42వ నిమిషంలో గోల్‌తో ఖాతా తెరిచింది. అనంతరం 56వ నిమిషంలో జోయెల్ రింటాలా, 60వ నిమిషంలో టామ్ క్రెయిగ్ పెనాల్టీ కార్నర్లను గోల్ పోస్ట్‌లోకి పంపారు. దాంతో, 2-3తో టీమిండియాకు ఊహించని ఓటమి ఎదురైంది. అర్జెంటీనాతో జరిగిన మ్యాచ్‌లో భారత డ్రాగ్ ఫ్లికర్ జుగ్‌రాజ్ ఆఖరి నిమిషంలో గోల్ చేసినా హర్మన్‌ప్రీత్ సింగ్ సేనకు విజయం దక్కలేదు. కానీ, ఈసారి ఆసీస్ ఆటగాళ్లు చివరి నిమిషంలో వరుస గోల్స్ చేసి జట్టును గెలిపించడంతో భారత బృందం, అభిమానులకు షాక్‌లో ఉండిపోయారు.



# కెన్యా అడవుల్లో విధ్వంసం సృష్టించబోతున్న మహేష్ బాబు.. లభించిన అనుమతులు

సూపర్ స్టార్ మహేష్ బాబు, స్టార్ డైరెక్టర్ రాజమౌళి కాంబినేషన్‌లో క్రేజీ ప్రాజెక్ట్ రూపొందుతున్న విషయం తెలిసిందే. ఈ చిత్రం కోసం మహేష్ బాబు అభిమానులే కాదు సినీ ప్రియులు ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు.ఎస్ఎస్ఎంబీ 29 ప్రారంభమైన నాటి నుంచి ఈ సినిమా కథేంటీ? నటీనటులు ఎవరు ? టెక్నీషియన్స్ ఎవరు ? బడ్జెట్ ఎంత, షూటింగ్ లొకేషన్స్ ఏంటి అంటూ మహేశ్ అభిమానులు తెగ చర్చించుకుంటున్నారు. అయితే ఇప్పటికే రెండు షెడ్యూల్స్ పూర్తి చేసుకున్న ఈ చిత్రం త్వరలో మూడో షెడ్యూల్ జరుపుకోనుంది. జూలై రెండో వారం నుంచి ఈ షెడ్యూల్ కెన్యాలో ప్రారంభంకానున్నట్లు సమాచారం. కెన్యా షెడ్యూల్‌లో రాజమౌళి భారీ యాక్షన్ ఎపిసోడ్స్, ఛేజ్ సీక్వెన్స్‌లు చిత్రీకరించనున్నట్టు టాక్ నడుస్తుంది. కెన్యాలోని అటవీ ప్రాంతంలో నెలరోజుల పాటు ఈ షెడ్యూల్ జరగనుందట.. ఈ షెడ్యూల్ కోసం రాజమౌళి, మహేష్ బాబు, ప్రియాంక చోప్రా, పృథ్వీరాజ్ సుకుమారన్ ఇతర చిత్ర యూనిట్ మొత్తం కెన్యాకు త్వరలో పయనం కానున్నారు. ఇప్పటికే కెన్యాలో చిత్ర షూటింగ్‌కి అనుమతి లభించినట్టు చెబుతున్నారు. కెన్యా లోని ప్రఖ్యాత అంబోసెలి నేషనల్ పార్క్ లో కూడా రాజమౌళి కొన్ని కీలక సన్నివేశాలని తెరకెక్కించనున్నారని అంటున్నారు. ఇండియన్ సినిమాకు అంతర్జాతీయ గుర్తింపు తీసుకురావడమే లక్ష్యంగా రాజమౌళి ఈ ప్రాజెక్ట్‌ను భారీ ఎత్తున తెరకెక్కిస్తున్నారు. ఇక ఈ చిత్రంలో మహేష్ బాబు లుక్ సరికొత్తగా కనిపించనున్నట్టు తెలుస్తుంది. ఎస్ఎస్ఎంబీ 29 ఫోటోలు, సీన్స్, క్లిప్స్ ఎక్కడా లీక్ కాకుండా రాజమౌళి పకడ్బందీగా ఏర్పాట్లు చేశారు రాజమౌళి. ఈ చిత్రానికి కీరవాణి సంగీతం, విజయేంద్ర ప్రసాద్ కథ అందిస్తున్నారు. 1000 కోట్ల బడ్జెట్ లో కెఎల్ నారాయణ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. 2027లో మూవీని ప్రేక్షకుల ముందుకు తీసుకురావాలని భావిస్తున్నారు రాజమౌళి.





# ఆకట్టుకుంటున్న 'కన్నప్ప' ట్రైలర్.. మీరు చూశారా?

మంచు విష్ణు హీరోగా నటిస్తూ, భారీ బడ్జెట్‌తో తీసిన సినిమా 'కన్నప్ప'. ప్రభాస్, అక్షయ్ కుమార్, మోహన్ లాల్ లాంటి స్టార్ హీరోలు ఇందులో అతిథి పాత్రలు చేశారు. మోహన్ బాబు, కాజల్ తదితరులు ఇతర పాత్రలు పోషించారు. జూన్ 27న థియేటర్లలోకి రాబోతున్న ఈ చిత్ర ఈవెంట్ తాజాగా కొచ్చిలో నిర్వహించారు. అక్కడే మోహన్ లాల్ చేతుల మీదుగా ఇప్పుడు ట్రైలర్‌ని రిలీజ్ చేశారు. ట్రైలర్ చూస్తుంటే విజువల్స్, బ్యాక్ గ్రౌండ్ మ్యూజిక్ ఆకట్టుకున్నాయి. ప్రభాస్ స్క్రీన్ పెజెన్స్ కూడా అభిమానులకు నచ్చేలా ఉంది. గతంలో వచ్చిన కంటెంట్‌పై వచ్చింది. ట్రైలర్‌ని మాత్రం ట్రోలింగ్‌కి స్కోప్ లేకుండా బాగానే కట్ చేశారు. అలానే స్టోరీ ఏంటనేది కూడా చూచాయిగా చెప్పేశారు కూడా. సినిమా ఎలా ఉండబోతుందనేది కూడా ట్రైలర్‌తో శాంపిల్ చూపించేశారు. ఓ గూడెంలో నివసించే తిన్నడు (మంచు విష్ణు).. చిన్నప్పటి నుంచి దేవుడిని పెద్దగా నమ్మడు. పెద్దయిన తర్వాత కొన్ని సంఘటనల వల్ల గూడెం నుంచి ఇతడిని వెలివేస్తారు. అదే టైంలో నెమలి (ప్రీతి ముకుందన్?)తో ప్రేమలో పడతాడు. తర్వాత శివుడు(అక్షయ్ కుమార్), రుద్ర(ప్రభాస్)ని భూమ్మీదకు పంపిస్తాడు. రుద్ర వల్ల తిన్నడు.. అతిపెద్ద శివభక్తుడు ఎలా అయ్యాడు? ఈ మొత్తం కథలో వాయు లింగం సంగతేంటి అనేదే స్టోరీలా అనిపిస్తుంది.

# మళ్లీ వాయిదా పడిన 'కుబేర' ట్రైలర్

%ఖబఎవతీు ౧తీుఅశ్రీవతీ% ఎ టాలీవుడ్ దర్శకుడు శేఖర్ కమ్ముల దర్శకత్వంలో తెరకెక్కుతున్న ప్రతిష్టాత్మక చిత్రం కుబేరా. ధనుష్, నాగార్జున, రష్మిక మందాన్న ప్రధాన పాత్రల్లో నటిస్తున్నారు. ఈ చిత్రం జూన్ 20న ప్రేక్షకుల ముందుకు రానుంది. అయితే ఈ సినిమా ట్రైలర్‌ను మొదటగా జూన్ 13న విడుదల చేస్తామని చిత్రబృందం ప్రకటించిన విషయం తెలిసిందే. అహ్మదాబాద్ విమాన ప్రమాదం జరగడంతో ట్రైలర్ విడుదల వాయిదా వేసి జూన్ 14న విడుదల చేస్తామని ప్రకటించింది. అయితే తాజాగా జూన్ 14న కూడా ట్రైలర్ విడుదలను వాయిదా వేసినట్లు తెలిపింది. ఈ సినిమా ట్రైలర్‌ను జూన్ 15న జరుగబోతున్న కుబేర గ్రాండ్ ప్రీ-రిలీజ్ ఈవెంట్లో విడుదల చేయబోతున్నట్లు తాజాగా ప్రకటించింది.




Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-5-565, Bhagya Lakshmi Towers, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.G.
Owned by Makam Gangadhar and Printed at Ratna Graphics, H.No. 2-3-703/7, Thirumala Nagar Colony, Opp: Amberpet Police Line, Hyderabad - 500 013T.G.
H.No. 11-5-565, Bhagya Lakshmi Towers, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.G. Editor & Managing Director: Makam Gangadhar +919393446188, RNI No. TGTEL/2025/A0121.